



చివరికి అష్టకష్టాలే!

గోపాలపురం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : అన్నదాతకు అష్టకష్టాలు తప్పడం లేదు..పంట పండినా అమ్ముకునేందుకు ఆపసోపాలు పడక తప్పడంలేదు. గత రెండు రోజులుగా వాతావరణంలో మార్పులు రైతులకు గుబులు పుట్టిస్తున్నాయి. కారుమబ్బులు కమ్మడంతో రైతు దిగాలుపడుతున్నాడు. కోతలు పూర్తయినా ధాన్యం కేంద్రాలకు తరలించేందుకు రైతులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు.ధాన్యం ఆరబెట్టిన తరువాత ఆకాశంలో వస్తున్న మార్పులతో అల్లాడిపోతున్నారు.కుటుంబం అంతా కలిసి వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు. మరో వైపు పొగాకు నాట్లు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్న తరుణంలో ఆకాశంలో మబ్బులు రైతును కలవరపెడుతున్నాయి.గోపాలపురం మండంలోని పలు గ్రామాల్లో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి.మరో వైపు వేలాది ఎకరాల్లో వర్జీనియా పొగాకు నాట్లు మొదలయ్యాయి. వాతావరణ మార్పులు అటు వరి.. ఇటు పొగాకు రైతులకు చుక్కలు చూపిస్తున్నాయి.

మంత్రి దుర్గేష్ పెద్ద మనసు..



నిడదవోలు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన వ్యక్తిని కాపాడి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ పెద్ద మనసు చాటుకున్నారు. నిడదవోలు మండలం డి.ముప్పవరం, మునిపల్లి గ్రామాల మధ్య బైక్‌పై వెళుతున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో తీవ్రగాయాలపాలయ్యాడు. దీంతో అతన్ని రోడ్డు పక్కనే పడుకోబెట్టి స్థానికులు 108కు ఫోన్ చేస్తున్నారు. అటుగా వెళుతున్న మంత్రి దుర్గేష్ అది గమనించి కాన్వాయ్‌ను ఆపారు.. గాయాలతో ఇబ్బందిపడుతున్న క్షతగాత్రుడి వివరాలు సేకరించారు. కంగారుపడవద్దు.. నేనున్నానంటూ ధైర్యం చెప్పారు. మరో పక్క తన సిబ్బందితో అంబులెన్స్‌కు ఫోన్ చేయించి త్వరితగతిన వైద్య సేవలందేలా చర్యలు చేపట్టారు. మరో పక్క మహిళ, చిన్నారులకు తన ఎస్కార్ట్ వాహనంలోనే నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవలకు రాజమహేంద్రవరం తరలించాలని ఆదేశించారు.

కాటవరం కొండ తవ్వేస్తున్నారు

- యథేచ్ఛగా రవాణా
- పట్టించుకోని అధికారులు

సీతానగరం,నవంబర్ 17 (ఆంధ్రజ్యోతి) :రాత్రి పగలూ తేడా లేదు.. కొండను కొల్లగొట్టేస్తున్నారు. అక్రమంగా గ్రావెల్ తరలించేస్తున్నారు. అయినా అధికారులు కళ్లు మూసుకుని కూర్చున్నారు. సీతానగరం మండలం కాటవరం గ్రామం వద్ద ఉన్న కొండను ఇష్టానుసారం తవ్వి కోరుకొండ మండలం, వైపుకు తరలిస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా విచ్చలవిడిగా గ్రావెల్ అక్రమ రవాణా సాగుతోంది. కాటవరం గ్రామానికి చెందిన చిట్టూరి వీర్రాజు మాట్లాడుతూ కాటవరం కొండపై గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తోందని.. కొండ తవ్వకాలకు ఏ విధంగా అనుమతిచ్చారని ప్రశ్నించారు. ఈ విషయమై సీతానగరం తహశీల్దార్‌ను వివరణ కోరగా బొబ్బిల్లంక ములకల్లంక గోదావరి పాయపై రోడ్డు వేయడానికి గ్రావెల్ కావాలని పంచయతీ రాజ్ డీఈ లేఖ పెట్టారని,అయితే అనుమతి కోసం మైన్స్ డిపార్ట్‌మెంట్‌కు పంపాలని చెప్పడం జరిగిందన్నారు. కొండను తవ్వుతున్న సమాచారం లేదని తక్షణమే వీఆర్‌వోను పంపి చర్యలు తీసుకుంటామని తెలిపారు

సివిల్స్ పరీక్షకు ఉచిత శిక్షణ

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : యూపీఎస్సీ నిర్వహించే ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు విజయవాడలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని బీసీ స్టడీ సర్కిల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కల్గిన అభ్యర్థులు ఈనెల 24వ తేదీలోగా రాజమహేంద్రవరంలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. 27న స్క్రీనింగ్ పరీక్ష ఉంటుందని, అందులో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ ఆధారంగా విజయవాడలో శిక్షణ ఇస్తారని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ బయోడేటాతోపాటు ఇతర అన్ని విద్యార్హతల జిరాక్సు కాపీలతో సంప్రదించాలని కోరారు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్ష లోపు మాత్రమే ఉండాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు తమను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సండడే.. సందడి



పెరవలిలో చిన్నారుల ఆటాపాటా

జిల్లాలో వనసమారాధనల జోరు

- ఉత్సాహంగా పాల్గొన్న జనం
- కిటకిటలాడిన పిక్నిక్ స్పాట్‌లు
- నిండిన గోదావరి పుష్కరవనం
- తరలివచ్చిన నాయకగణం
- విందు భోజనాలు ఆరగింపు
- బహుమతులతో హుషారు
- ఎక్కడికక్కడ సేదదీరిన జనం

రాజమహేంద్రవరంసిటీ/దివాన్‌చెరువు/రాజానగరం/ పెరవలి/, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) :సండే సంతోషంగా గడిపారు..ఆడారు.. పాడారు.. డ్యాన్స్‌లతో అలరించారు.. ఎటు చూసినా కార్తీక వనసమారాధనలు హోరెత్తాయి. కార్తీక మాసం రెండో ఆదివారం కావడంతో పెద్ద ఎత్తున కార్తీక వన సమారాధనలు నిర్వహించారు. దీంతో పిక్నిక్ స్పాట్‌లు సందర్శకులతో కిటకిటలాడాయి. జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ పిక్నిక్‌ల సందడి నెలకొంది. జనం గార్డెన్ పార్టీలతో పండుగ చేసుకున్నారు. కుటుంబాలతో కలిసి వచ్చారు 10 మందీ సాయంత్రం వరకూ సరదాసరదాగా గడిపారు. మహిళలు రోజంతా సేదతీరారు.. గార్డెన్ పార్టీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్కూళ్లు ,కాలేజీలు, వివిధ సామాజిక వర్గాలు, కార్మిక సంఘాలు, ఉద్యోగ యానియన్లు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు ఎవరికి వారే పిక్నిక్‌ల బాట పట్టారు. జిల్లాలో మామిడి, కొబ్బరితోటలు, గోదావరి గట్లు, పార్కులు పిక్నిక్‌లతో సందడిగా మారాయి. రాజమహేంద్రవరానికి కూతవేటు దూరంలో 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పుష్కరవనంలో అయితే



పుష్కరవనంలో చిన్నారుల ఆటాపాటా

ఎటు చూసినా జనమే. పచ్చని వనంలో ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆస్వాదించారు. ఆనందంగా గడిపారు. భారీ వృక్షాలు.. పెద్ద పెద్ద చెట్ల మధ్య చల్లని వాతావరణంలో సందడి చేశారు. కడియం పూలతోటలు సందర్శకులతో కిటకిటలాడాయి. తోటల్లో పెద్ద ఎత్తున కార్తీక వనస మారాధనలు జరిగాయి. రాజానగరంలోని పలు గెస్ట్‌హౌస్‌లు, బీవీ రాజు లేఅవుట్, కోరుకొండ పాండవుల కొండ,గోకవరం సూదికొండ, పెరవలి మండలం తీపర్రు తది తర ప్రాంతాలకు సందర్శకులు భారీగా తరలివచ్చారు. గోదావరి పరీవాహక ప్రాంతాల్లోనూ సందర్శకులు భారీగా కనిపించారు. తోటలు,నర్సరీలు గోదావరి ఇసుకతిన్నెలు జనంతో నిండిపోయాయి. సామాజిక వర్గాల వారీగా నిర్వహించే పిక్నిక్‌లు హోరెత్తాయి.ఉద్యోగ సంఘాలు కార్తీక వనసమా రాధనల బాటపట్టాయి. డీజేలు, సినిమా నటు లతో డ్యాన్సులు,కళాకారులతో స్టెప్పులు, ఆట పాటలతో సందడి చేశారు. చిన్నారులైతే ఆట పాటలతో ఉత్సాహంగా గడిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఆరు వరకు జనం పిక్నిక్ స్పాట్లలో పెద్ద ఎత్తున సందడి చేశారు. ఆటపాటలు, వినోదాలతో పాటు విందు అదర గొట్టారు. వెజ్, నాన్‌వెజ్ భోజనాలతో అలరించా రు. పలు చోట్ల లక్కీడిప్‌లు నిర్వహించారు. ఆయా వనసమారాధనల్లో శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరురఘురామకృష్ణరాజు, రాజమహేంద్రవ రం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ తదితరులు హాజరై విందు స్వీకరించారు. కాసేపు తమ అనుకునేవారితో ఆనందంగా గడిపారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఆలస్యంగా వస్తే ఫైన్..

పెరవలి మండలం తీపర్రు గోదావరి తీరంలో తణుకు రూరల్ మెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వన సమారాధన వినూత్నంగా సాగింది.కమిటీ ఆధ్వర్యంలో వన సమారాధనకు ఆలస్యంగా వస్తే ఫైన్ వేశారు.ఉదయం 8 గంటలకు వస్తే ఉచితంగా రావొచ్చు. 9 గంటలకు వస్తే రూ.50.. 10 గంటలు దాటితే రూ.75.. మరొక గంట ఆలస్యంగా అంటే 11 గంటలకు వస్తే రూ.100..అంటే గంటకూ రూ.25లు చొప్పున పెంచి జరి మానా వసూలు చేశారు.12 గంటలు దాటిన తరువాత భోజనానికి వస్తే రూ.200 చొప్పున వసూలు చేశారు.సభ్యులు త్వరగా రావాలనే గత పదేళ్లగా ఇలా చేస్తున్నట్టు సంఘ అధ్య క్షుడు సింహాద్రి సూర్య భగవాన్ తెలిపారు. ఆదివారం ఒక్క రోజే సుమారు రూ.12 వేలు వసూళ్లయ్యిందన్నారు.ఈ మొత్తం పేద విద్యార్థుల సేవలకు వినియోగిస్తామన్నారు.

మహిళలకు బంగారం.. పురుషులకు వెండి..

రాజానగరంమండలం చక్రద్వారబంధంలో శ్రీ కాకతీయ అసోసియేషన్ ఫర్ మ్యాన్ కైండ్ మోరల్స్ అండ్ ఎచీవ్‌మెంట్ ఆధ్వ ర్యంలో నిర్వ హించిన కమ్మ వర్గీయులు కార్తీక వనసమారాధనలో లక్కీడిప్ నిర్వ హించారు. విజేతలకు బంగారు, వెండి కాను కలు అందజేశారు.ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన మహిళలకు వరు సగా రూ.లక్ష, రూ.50 వేలు, రూ.25 వేలు విలువ చేసే బంగారు ఆభరణా లను అంద జేశారు. పురుషుల విభాగంలో ప్రథ మ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.లక్ష, రూ.50 వేలు,రూ.25 వేలు విలువ చేసే వెండి వస్తువులు బహుమతులుగా ఇచ్చారు.



కమ్మ సంఘ కార్తీక వనసమారాధనలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

జిల్లా వాసుల ఆదరాభిమానాలు మరువలేను : రఘురామ

దివాన్‌చెరువు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వాసుల ఆదరాభిమానాలు మరువలేనని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. రాజమహేంద్రవరం క్షత్రియ సేవాసమితి ఆధ్వర్యంలో దివాన్‌చెరువులోని డీబీవీ రాజు లేఅవుట్‌లో ఆదివారం నిర్వహించిన కార్తీక వనసమారాధనకు హాజరై మాట్లాడారు. క్షత్రియుల మనోసంకల్ప బలం గొప్పదని అన్నారు. గత పాలకులు తనను అన్ని విధాలుగా హింసకు గురి చేసిన సందర్భంలో జిల్లా క్షత్రియులు తనకు అండగా నిలిచి తన పోరాటానికి మద్దతుగా నిలబడ్డారన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో బాటు ఇతర రాష్ట్రాల నుంచి కుడా తరలివచ్చిన క్షత్రియులు కుటుంబాలతో రోజంతా ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం, ఉంగుటూరు ఎమ్మెల్యేలు దాట్ల సుబ్బరాజు, పచ్చమట్ల ధర్మరాజు, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతలపాటి వెంకటపతి రాజు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మంతెన సత్యనారాయణ రాజు, అల్లూరు మాధవవర్మ, నాయకులు మంతెన కేశవరాజు, భైర్రాజు ప్రసాదరాజు, ఎస్‌వీఎస్ అప్పలరాజు, కనుమూరి కిరణ్ కుమార్ రాజు, సినీదర్శకులు దండు కార్తీక్‌వర్మ, ఎం.కుమార్‌రాజు, జంపన సుబ్బరాజు, నటుడు సూర్యతేజ పాల్గొన్నారు.



చక్రద్వారబంధంలో జరిగిన వనసమారాధనలో ఎంపీ పురందేశ్వరికి సన్మానం



పెరవలి మండలం తీపర్రులో వనసమారాధనకు హాజరైన మంత్రి దుర్గేష్

నిడదవోలులో కుర్చీలాట

- చైర్మన్ కుర్చీకోసం పట్టు
- జనసేనలో చేరిన వైసీపీ కౌన్సిలర్లు
- మంత్రి దుర్గేష్ సమక్షంలో తీర్థం
- చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల చేరిక
- ఖాళీ అవుతున్న నిడదవోలు కౌన్సిల్
- తగ్గుతున్న వైసీపీ బలం
- రసవత్తరంగా రాజకీయం

నిడదవోలు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నిడదవోలులో రాజకీయం మారిపోయింది.. రాజకీయం రసవత్తరంగా మారింది. చైర్మన్ కుర్చీలాటలో వ్యూహప్రతివ్యూహాలతో రాజకీయ పార్టీలు అడుగులు వేస్తున్నాయి. వైసీపీ రెండు ముక్కలైంది.. ఈ నేపథ్యంలో కొత్త రంగు పులుముకుంది. నేడో రేపో మునిసిపల్ కౌన్సిల్ చేజారిపోయే పరిస్థితి వచ్చింది. నిడదవోలు మునిసిపాలిటీలో మొత్తం 27 మంది సభ్యులతో నిన్నటి వరకూ వైసీపీ బలంగా ఉంది.అయితే గత శుక్రవారం మునిసిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ సమక్షంలో ఆయనతో పాటు మరో పది మంది కౌన్సిలర్లు పార్టీకి రాజీనామా చేశారు. మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడిపై అసంతృప్తితోనే తామంతా రాజీనామా చేస్తున్నామని బహిరంగంగానే కొందరు వ్యాఖ్యానించారు. 48 గంటలు గడిచిందో లేదో పార్టీకి రాజీనామా చేసిన కౌన్సిలర్లలో ఆరుగొల్లు వెంకటేశ్వర్లు, ఆకుల ముకుందరావు ఆదివారం మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు సమక్షంలో తిరిగి వైసీపీ కండువా కప్పుకున్నారు. దీంతో రాజీనామా చేసిన కౌన్సిలర్ల సంఖ్య 9కి చేరింది. ఇది జరిగిన కొన్ని గంటల్లోనే రాజకీయం మళ్లీ మారింది. ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన 9 మంది కౌన్సిలర్లు మంత్రి దుర్గేష్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. చైర్మన్ భూపతి ఆదినారాయణ,వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, ఎం.డి.షాజీరాబేగం, ముంగంటి మాణిక్యమాల, ఉసురుమర్తి జాన్ బాబు,చిలకల శారదా దేవి,సైదు చంద్ర శేఖర్, మద్దిపాటి నాగశ్రీ,మానుపాటి లక్ష్మి జనసేనలో చేరారు.మిగిలిన కౌన్సిలర్లు వైసీపీ చేజారిపోయే పరిస్థితి ఉంది.అదే జరిగితే నిడదవోలు మునిసిపాలిటీ జనసేన వశమవుతుంది.

ఎందుకిలా..

నిడదవోలు మునిసిపాలిటీ చైర్మన్ కుర్చీపై ఆదినారాయణ..కామిశెట్టి సత్తిబాబు మధ్య అప్పటి ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు సూచన మేరకు రెండున్నరేళ్ల ఒప్పందం ఉంది.ఆ లెక్కన ఇప్పటికే ఆదినారాయణ పదవీకాలం ముగిసింది.. అయితే ఒప్పందం కాదని ఇంకా అదే పదవిలో కొనసాగుతున్నారు. ఇదిలా ఉండగా కామిశెట్టి సత్యనారాయణ కుర్చీ వదలాలని పట్టుబడుతున్నారు.అది తప్పించుకు నేందుకే పార్టీ మారినట్టు విమర్శలు వినిపిస్తున్నాయి.దీనిపై వైసీపీ నేత కామిశెట్టి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ తమ ఒప్పందం ప్రకారం రాజీనామా చేస్తానని బహి రంగంగా ప్రకటించిన భూపతి ఆదినారాయణ పదవీ వ్యామోహంతోనే తెరచాటు వ్యవహారాలకు తెరలేపారని ఆరోపించారు. ప్రస్తుతం నిడదవోలు చైర్మన్ కుర్చీపై రాజకీయం వాడి వేడిగా కొనసాగుతుంది.



మంత్రి దుర్గేష్ సమక్షంలో జనసేనలో చేరిన ప్రస్తుత చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు



రాజీనామా చేసిన కౌన్సిలర్‌కు మళ్లీ వైసీపీ కండువా

కోరుపల్లిలో డెంగీ

- పడిపోతున్న ప్లేట్‌లెట్స్
- ప్రైవేటు ఆసుపత్రులకు పరుగు
- ఇద్దరు విద్యార్థులకు చికిత్స
- ఆసుపత్రిలో మరో ఇద్దరు
- భయం..భయంగా జనం
- పట్టించుకోని అధికారులు

నిడదవోలు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాను జ్వరాలు పట్టిపీడిస్తున్నాయి. ఎవరి నోట విన్నా ఒకటే మాట.. టైఫాయిడ్.. వైరల్ జ్వరాలే. ప్రతి ఇంట్లో ఎవరో ఒకరు జ్వరంతో ఇబ్బంది పడుతూనే ఉంటున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో సతమతమవుతున్నారు. చిన్నారులైతే దగ్గు, జ్వరం తదితర సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. ఇదిలా ఉండగా డెంగీ జ్వరాలతో జనం అల్లాడిపోతున్నారు. గ్రామాల్లో అపరిశుభ్రత కారణంగా జ్వరాలు విజృంభిస్తున్నాయి. గ్రామస్థాయి అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా గ్రామాలు అపరిశుభ్రతకు నిల యాలుగా మారిపోతున్నాయి. డెంగీ వంటి ప్రమాదకరమైన జ్వరాల బారిన పడినా అధికారుల్లో చలనం లేకపోవడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిడదవోలు మండలం కోరుపల్లి గ్రామ జనాభా సుమారు మూడు వేలు.. ఈ గ్రామంలో నివశించే వారిలో ఎక్కువ శాతం ప్రజలు పేద వర్గాలకు చెందిన వారే. గ్రామంలో అపారిశుధ్యం తాండవిస్తోంది.ఈ నేపథ్యంలో గత కొద్ది వారాలుగా పదుల సంఖ్యలో ప్రజలు డెంగీ లక్షణాలతో బాధపడుతున్నారని సమాచారం. ఇటీవల గ్రామంలో 8వ తరగతి చదువుతున్న బాలిక డెంగీ బారిన పడిన తణుకు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందింది. ఇది జరిగి వారం గడవక ముందే 35 ఏళ్ల వయసు కలిగిన మరొక వ్యక్తి డెంగీ బారిన పడి అదే ఆసుపత్రిలో చికిత్స పొందాడు. 7వ తరగతి చదువుతున్న విద్యార్థి డెంగీ జ్వరం కారణంగా ప్లేట్‌లెట్స్ పడిపోయి నిడదవోలు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో ప్రజలు ఎక్కువగా డెంగీ జ్వరాల బారిన పడుతున్నారు. ప్రస్తుతం ఇదే గ్రామానికి చెందిన ఒకరు నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రిలో, మరొకరు తణుకు ప్రైవేటు ఆసుపత్రిలో డెంగీ లక్షణాలతో చికిత్స పొందుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా మారిపోయినా పంచాయితీ కార్యదర్శి దృష్టి సారించడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. దీనిపై కోరుపల్లి పంచాయతీ కార్యదర్శి మెరిపో వెంకటేష్‌ను ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించలేదు.జిల్లా ఉన్నతాధికా రులు కోరుపల్లిలో పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని బీసీ, ఎస్సీ కాలనీల్లో ప్రజలు కోరుతున్నారు.





ఇలాగుంటే రావా రోగాలు : కోరుపల్లిలో అధ్వానంగా డ్రెయినేజీలు



పెరవలి మండలం అన్నవరప్పాడు శివాల యం వద్ద స్ఫటిక లింగాన్ని ఆదివారం ఉద యం అఘోరి దర్శించుకున్నారు. వెంకటేశ్వ రస్వామి ఆలయాన్ని సందర్శించారు. అర్చ కులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. - పెరవలి



కోటసత్తెమ్మకు పూజలు

నిడదవోలు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ దేవస్థానంలో ఆదివారం అమ్మవారికి విశేష పూజలు చేశారు.అమ్మవారికి ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ధూపహారతి, నిత్యార్చన, లలితా పారాయణం, సహస్రనామ కుంకుమ పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి క్షీర నివేదన మహానివేదన చేశారు. అనంతరం ప్రత్యేక పూల అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ఆదివారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

ఆంధ్రజ్యోతి

నవ్య

కుటుంబ కదంబం

సోమవారం ● 18 నవంబరు 2024



హాట్ హిట్స్

ఈ వారం అమెజాన్ మ్యూజిక్‌లో దేశవ్యాప్తంగా ట్రెండ్ అవుతున్న టాప్-10 బాలీవుడ్ పాటలు...

1. ఆజ్ కీ రాత్ (స్త్రీ-2)
2. భూల్ భులాయా (భూల్ భులాయా3)
3. తౌబా తౌబా (బ్యాడ్ న్యూజ్)
4. జో తుమ్ మేరే హో (జో తుమ్ మేరే హో)
5. జా రాంఝన్ (దో పత్తీ)
6. ఆయీ నై (స్త్రీ-2)
7. సాజ్‌నీ రే (లా పతా లేడీస్)
8. అఖియా గులాబ్ (తేరీ బాతోంమే ఐసా ఉల్ఝా జియా)
9. అపనా బనాలే (భేడియా)
10. మిలియనీర్ (గ్లోరీ)

ట్రెండింగ్ టాప్ తెలుగు సాంగ్: చుట్టమల్లే చుట్టేస్తాంది (దేవర)

సెలబ్ టాక్

దేనికైనా రెడీ..!



బాలీవుడ్‌లోకి మరో వారసురాలు వచ్చింది.
ఆమె ఎవరో కాదు... హీరో వరుణ్ ధావన్ అన్న కూతురు...
'బిన్ని అండ్ ఫ్యామిలీ' కథానాయిక... అంజినీ ధావన్.
వెండితెరపై వెలిగిపోవాలన్న ఆశయంతో... కొన్నేళ్లు పరిశ్రమలోనే పని చేసి... అనుభవం గడించింది.
తొలి చిత్రంతోనే మంచి హిట్ సొంతం చేసుకోవడమే కాదు... అగ్ర నటుల ప్రశంసలు కూడా అందుకుంది.

అంజినీ ఇంట్లో అందరూ సినీ పరిశ్రమతో అనుబంధం ఉన్నవారే. తాతయ్య అనిల్ ధావన్ వెటరన్ నటుడు. ఆయన కుమారుడు, అంజినీ తండ్రి సిద్ధార్థ్ ధావన్ బుల్లితెర నటుడు. హిట్ చిత్రాల దర్శకుడు డేవిడ్ ధావన్ పినతాత. డేవిడ్ తనయుడు, ప్రముఖ హీరో వరుణ్ ధావన్ ఆమెకు వరుసకు బాబాయి. చిన్నప్పటి నుంచీ సినీ వాతావరణంలోనే గడిపిన అంజినీకి సాధారణంగానే నటనపై మక్కువ పెరుగుతూ వచ్చింది. ముంబయిలో పుట్టి పెరిగిన ఆమె... డిగ్రీ తరువాత కెరీర్‌పై పూర్తి శ్రద్ధ పెట్టింది. అయితే కుటుంబ నేపథ్యం, ఇంట్లోవాళ్ల ప్రోత్సాహం ఉన్నా... తొలుత తనను తాను పూర్తి స్థాయిలో సిద్ధం చేసుకోవాలని అనుకుంది. ఆ తరువాతే తెర మీద కనిపించాలనే పట్టుదలతో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పరిశ్రమలో అడుగుపెట్టింది. వరుణ్ ధావన్ 'కూలీ నంబర్-1'కు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేసింది. అప్పుడప్పుడూ బామ్మ రష్మీ ధావన్ యాక్టింగ్ స్కూల్లోని విద్యార్థులతో కలిసి నటనలో మెళకువలు కూడా నేర్చుకుంది. ఇలా ఎక్కడ అవకాశం దొరికినా దాన్ని ఉపయోగించుకొంటూ... తనలోని నటికి మరిన్ని వన్నెలద్దింది. వీటన్నిటి ఫలితం తొలి చిత్రం 'బిన్నీ అండ్ ఫ్యామిలీ'లోనే కనిపించింది. సినిమా చూసినవారందరూ... ఆమెకు అది మొదటి సినిమా అనుకోలేదట. అంతలా అదరగొట్టింది నటనలో. ఇక ఎంతో సహజంగా నటించిందనేది విమర్శకుల మాట.

వేరొక ఆడిషన్‌లో చూసి...

'బిన్నీ అండ్ ఫ్యామిలీ'లో అవకాశం కూడా విచిత్రంగా వచ్చింది అంజినీకి. "వేరొక సినిమా కోసం ఏడాదిగా ఆడిషన్లు ఇస్తున్నా. అది సంజయ్ త్రిపాఠీ దృష్టిలో పడింది. తను తీయబోయే చిత్రంలో 'బిన్నీ' పాత్రకు నేనైతే సరిగ్గా సరిపోతానని ఆయన భావించారట. వెంటనే నన్ను ఆడిషన్స్‌కు పిలిచారు. నా నటన నచ్చింది. అలా 'బిన్నీ అండ్ ఫ్యామిలీ'లో అవకాశం రావడమే కాదు... నటిగా నా కెరీర్ కూడా ప్రారంభమైంది" అంటూ ఓ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది అంజినీ.



'నా జీవితానికి దగ్గరైన పాత్ర'...

ఈ చిత్రంలో కొన్ని సన్నివేశాలను లండన్‌లో చిత్రీకరించాడు సంజయ్. నెల రోజులపాటు సాగిన ఆ షెడ్యూల్‌లో 'పంకజ్ కపూర్, హిమని శివ్‌పురి, రాజేష్‌కుమార్ లాంటి సీనియర్లతో కలిసి పని చేయడంవల్ల ఎంతో నేర్చుకొనే అవకాశం లభించింది. అంతా ఒక కుటుంబ సభ్యుల్లా కలిసిపోయారు. నెల రోజులూ ఎంతో సరదాగా గడిచిపోయాయి. అదీకాకుండా 'బిన్నీ' పాత్ర నిజ జీవితంలో నాకు చాలా దగ్గరగా ఉంటుంది. కొన్ని సన్నివేశాలు చేస్తున్నప్పుడు, ముఖ్యంగా బామ్మ పాత్రధారి నా చిరిగినట్టుండే ఫ్యాషన్ జీన్స్ చూసి ఇదేంటని ప్రశ్నించినప్పుడు మా నాన్న గుర్తుకువచ్చారు. ఆయన కూడా ఇంట్లో నా డ్రెస్‌లు చూసి జోకులు వేసేవారు' అంటూ తన అనుభవాలు పంచుకుంది అంజినీ. డేవిడ్, వరుణ్ ధావన్ ఎప్పుడూ ఆమెకు అండగా ఉంటారు. ముఖ్యంగా ఈ చిత్రం ప్రచార కార్యక్రమాల్లోనే కాకుండా, షూటింగ్ సమయంలో కూడా వరుణ్ అంజినీకి మద్దతుగా నిలిచాడు. తన ఇన్‌స్టా, ఎక్స్ ఖాతాల్లో ఆమె గురించి, ఆమె చిత్రం గురించిన విశేషాలను పంచుకున్నాడు. సినిమా విడుదల తరువాత కూడా అంజినీని ప్రత్యేకంగా అభినందించాడు.

నిరూపించుకొంటేనే...

"నా సినిమా విడుదలకు ముందు కొందరు 'బాలీవుడ్‌లో బంధుప్రీతికి మరో నిదర్శనం' అంటూ కించపరిచేలా నాపై వ్యాఖ్యలు చేశారు. పరిశ్రమలో పరిచయాలవల్ల కష్టపడకుండానే మొదట్లో ఒకటి రెండు అవకాశాలు వస్తాయేమో! కానీ మనలో సామర్థ్యం లేకపోతే ఇక్కడే కాదు, ఏ రంగంలోనూ నిలదొక్కుకోలేము. మనల్ని మనం నిరూపించుకొంటేనే మనుగడ. నటిగా తెరమీద కనిపించడానికి ముందు సినీ నిర్మాణంలో ప్రతి క్రాఫ్ట్ గురించీ తెలుసుకోవాలని అనుకున్నాను. అందుకే తొలుత బాబాయి సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాను. షూటింగ్ స్పాట్‌కు ఉదయాన్నే వెళ్లిపోయేదాన్ని. కెమెరా, లైటింగ్, లోకేషన్లు... ఇలా అన్నిటి మీద ఒక అవగాహన వచ్చాకనే నటన గురించి ఆలోచించాను" అంటుంది అంజినీ.

మంచి స్నేహితులు...

'కూలీ నంబర్-1' షూటింగ్‌లో వరుణ్, ఆ చిత్ర కథానాయిక సారా అలీఖాన్‌తో ఎంతో సరదాగా గడిచిపోయేదని, తారలపై వచ్చే గాసిప్స్ మీద మాట్లాడుకొని నవ్వుకొనేవారమని చెప్పింది ఇరవై నాలుగేళ్ల అంజినీ. 'వరుణ్‌ను ఎప్పుడూ బాబాయిగా చూడలేదు. అన్నయ్యలాగా భావిస్తాను. తను నన్ను ఎంతో గారాబంగా చూసుకొంటాడు' అంటున్న అంజినీకి సంజయ్ కపూర్ కుమార్తె, నటి షనయ కపూర్, బోనీ- శ్రీదేవిల చిన్న కూతురు ఖుషీ కపూర్ మంచి మిత్రులు. 'నా సినిమా ప్రివ్యూ నుంచి బయటకు వచ్చేటప్పుడు వాళ్ల కళ్లు చమర్చాయి. నా నటన బాగుందని అభినందించారు' అంటూ తన ఆనందాన్ని పంచుకుంది అంజినీ.

అన్నీ చెయ్యాలి...

మొదటి చిత్రంతోనే మంచి నటిగా ప్రశంసలు అందుకున్న అంజినీ... భవిష్యత్తులో అన్ని రకాల పాత్రలూ చేయాలని అనుకొంటోంది. 'యాక్షన్, కామెడీ, ప్రేమ కథలు, స్పై థ్రిల్లర్లు అనే తేడా లేకుండా ప్రతి పాత్రా పోషించాలి. విలక్షణ నటిగా ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలి'.. అని కోరుకొంటున్న అంజినీ ఏ పాత్రకైనా రెడీ అంటోంది. ఆమెకు ఇన్‌స్టాలో ఫాలోవర్స్ కూడా తక్కువేంలేరు. ఫ్యాషన్ ఐకాన్‌గా తెరంగేట్రానికి ముందే లక్షలమంది అభిమానులను సంపాదించుకున్న ఆమె... తరచూ వెరైటీ డ్రెస్సుల్లో ఫొటోలు అప్‌లోడ్ చేస్తుంటుంది. వాటికి లైక్‌లూ లక్షల్లోనే. ఫిట్‌గా ఉండటానికి యోగా, జిమ్నాస్టిక్స్‌ను తన దినచర్యల్లో భాగంగా చేసుకుంది.

నవ్య | చిత్రజ్యోతి

ఆ స్వేచ్ఛ మాకూ ఉంది

- విష్వక్‌సేన్


'ఒక సినిమా బాగోగుల గురించి విమర్శకులు, సమీక్షకులు ఎంతటి విశ్లేషణ అయినా చేయవచ్చు కానీ ఆ వంకతో వ్యక్తిత్వ హననానికి పాల్పడేలా ఉండకూడదు. మీలాగా మాకూ భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుందని గుర్తుంచుకోవాలి' అని హీరో విష్వక్‌సేన్ అన్నారు. ఆయన కథానాయకుడిగా రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహించిన చిత్రం 'మెకానిక్ రాకీ'. మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ కథా



నాయికలు. రామ్ తాళ్లూరి నిర్మాత. ఈ నెల 22న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఆదివారం వరంగల్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. విష్వక్‌సేన్ మాట్లాడుతూ "మెకానిక్ రాకీతో మా నిర్మాత రామ్ గర్వపడేలా చేస్తా. పది సినిమాల అనుభవంతో చెబుతున్నా మంచి సినిమా తీశాం. ఐదు నిమిషాలు కూడా బోర్‌కొట్టదు. మా సినిమాను ఆదరించండి' అని ప్రేక్షకులను కోరారు. రామ్ తాళ్లూరి మాట్లాడుతూ 'విష్వక్‌సేన్ కష్టపడి, ఇష్టపడి చేసిన సినిమా ఇది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలున్నాయి. మీ అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు. యువతను, మాస్ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలతో తెరకెక్కిన చిత్రమిదని మీనాక్షి చౌదరి తెలిపారు. సందేశం, వినోదం కలబోతగా రూపొందిన చిత్రమిదని శ్రద్ధా శ్రీనాథ్ చెప్పారు.

కొత్తగా...

రిమాండ్‌కు కస్తూరి



తమిళ నాడులో నివసిస్తున్న తెలుగు వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నటి కస్తూరికి ఎగ్మోర్ మెట్రోపాలిటన్ కోర్టు 12 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆమెను పుళల్ సెంట్రల్ జైలుకు తరలించారు. 'అధికార దుర్వినియోగాన్ని ముగింపు పలికి న్యాయాన్ని గెలిపించాల'ని కోర్టు వెలుపల కస్తూరి మీడియాతో అన్నారు. మధురై కోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించడంతో హైదరాబాద్‌లో తలదాచుకున్న కస్తూరిని శనివారం పోలీసులు అదుపులోకి తీసుకొని తమిళనాడుకు తరలించిన విషయం తెలిసిందే.



పట్నాలో పుష్ప రూల్

'నేను మొదటిసారి బిహార్‌కు వచ్చాను. నా హిందీ అంత బావుండదు. తప్పులు మాట్లాడితే క్షమించండి. ఎవరికీ తలవంచని పుష్ప నేడు మీ ముందు తలవంచుతున్నాడు. మీ అభిమానమే 'పుష్ప 2: ది రూల్' లాంటి మంచి చిత్రాన్ని తీయడానికి మాకు ప్రేరణ' అని అల్లు అర్జున్ అన్నారు. ఆయన హీరోగా సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'పుష్ప 2'. ఈ చిత్రం ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని బిహార్ రాజధాని పట్నాలో భారీ జనసందోహం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ "పుష్ప' చిత్రాన్ని పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. ఆ సినిమా సూపర్‌హిట్ అయ్యిందంటే ఆ గొప్పదనం నాది కాదు, ప్రేక్షకులదే. మీ ప్రేమే 'పుష్ప 2: ది రూల్' చిత్రాన్ని ఇంత గొప్పగా తీయడానికి కారణమైంది. డిసెంబర్ 5న మీ ముందుకు రాబోతోంది. తప్పకుండా మీ అందరినీ అలరిస్తుంది. మీ సమక్షంలో ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను' అని చెప్పారు. రష్మిక మందన్న మాట్లాడుతూ 'ఇంతమంది అభిమానులు 'పుష్ప' ప్రపంచంలోకి వచ్చినందుకు నాకు సంతోషంగా ఉంది. రెండు సంవత్సరాలుగా అభిమానులు ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్నారు. మీ అందరి అంచనాలకు మించి సినిమా ఉండబోతోంది' అని తెలిపారు. 'పట్నా ప్రజల నుంచి ఈ స్థాయి ఆదరణను ఊహించలేదు. ఈ గొప్పదనం అల్లు అర్జున్, సుకుమార్‌కు దక్కుతుంది' అని నిర్మాత యలమంచిలి రవి, నవీన్ యెర్నేని తెలిపారు. 'పుష్ప 2' చిత్రం ట్రైలర్ విడుదల కార్యక్రమం భారీ ఎన్నికల ప్రచార సభను తలపించింది. దేశవ్యాప్తంగా ఉన్న అల్లు అర్జున్ అభిమానులు తరలివచ్చారు. గాంధీ మైదానం జనాలతో కిటకిటలాడిపోయింది. ఈ కార్యక్రమానికి సుమారు రెండు లక్షలమంది హాజరయ్యారని అంచనా. "పుష్ప అంటే ఫైర్ కాదు వైల్డ్ ఫైర్' అంటూ ఆయన చెప్పిన డైలాగ్‌లకు అభిమానుల కేరింతలతో సభాప్రాంగణం మార్మోగింది. బిహార్ డిప్యూటీ సీఎం విజయ్ సేన సాహెబ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పశుపాలకుడిగా ప్రణవ్



వెండితెరపైన సాదా సీదా పాత్రలను అద్భుతంగా పోషించే తారలు నిజ జీవితంలో అలా జీవించగలరా? అంటే 'కష్టమే' అని చెప్పాలి. కానీ మలయాళ మెగా స్టార్ మోహన్‌లాల్ కొడుకు ప్రణవ్ మాత్రం స్టార్‌డమ్‌ను పక్కన పెట్టి దేశం కాని దేశంలో అనామకంగా జీవిస్తున్నాడు. ప్రస్తుతం స్పెయిన్‌లో 'వర్క్ అవే' అనే కార్యక్రమంలో భాగంగా ఆయన ఓ పొలంలో కష్టపడి పనిచేస్తున్నారు. పశుపాలకుడిగా గొర్రెలు, మేకలు, గుర్రాలను కాస్తున్నారు ప్రణవ్. నటుడిగా పోషించాల్సిన విభిన్న పాత్రల్ని తన కొడుకు నిజజీవితంలో పోషిస్తున్నారని ప్రణవ్ తల్లి సుచిత్ర ఓ ఇంటర్వ్యూలో చెప్పడంతో ఈ విషయం అందరికీ తెలిసింది. ఒక సూపర్‌స్టార్‌కి కొడుకు, ఆగర్భ శ్రీమంతుడు అయినా విలాసవంతమైన జీవన శైలిని వదిలి ఇలా సాదాసీదాగా గడుపుతున్న ప్రణవ్‌ను నెటిజన్లు అభినందిస్తున్నారు. 2002లో 'ఒన్నమన్' అనే సినిమాతో బాలనటుడిగా అరంగేట్రం చేసిన ప్రణవ్.. 'పునర్జనీ' చిత్రంతో ఉత్తమ బాలనటుడిగా కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డు అందుకున్నారు. 2018లో జీతూ జోసెఫ్ దర్శకత్వంలో 'ఆది' అనే చిత్రంతో హీరోగా పరిచయమయ్యారు. ఈ సినిమా ఆ ఏడాది అత్యధిక వసూళ్లు అందుకున్న చిత్రంగా నిలవడమే కాకుండా ప్రణవ్‌కు ఉత్తమ నటుడిగా సైమా అవార్డునూ తెచ్చిపెట్టింది. ప్రణవ్ కేవలం నటుడిగానే కాకుండా ప్లేబ్యాక్ సింగర్‌గా, పాటల రచయితగానూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.

గాయకుడు అనురాగ్ కులకర్ణి, గాయని రమ్య బెహర వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఈ వేడుకకి సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరలవుతున్నాయి. కొద్దిమంది కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్.కీరవాణి చిన్న కుమారుడు శ్రీ సింహా, సీనియర్ నటుడు మురళీ మోహన్ మనవరాలు రాగ వివాహం త్వరలోనే జరగనుంది. ఆదివారం గోల్కొండ రిసార్ట్స్‌లో ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ వేడుకలో ఆంధ్రజ్యోతి గ్రూప్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు సహా పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.



రూ. పదికోట్ల వీడియో ఫ్రీగా చూడండి

నటి నయనతార బయోపిక్‌గా నెట్‌ఫ్లిక్స్ తెరకెక్కించిన డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ద ఫేరీ టేల్'. దీనికోసం 'నానుమ్ రౌడీ దాన్' సినిమా సమయంలో షూట్ చేసిన మూడు సెకన్ల క్లిప్‌ను వాడుకున్నందుకు రూ.పది కోట్లు ఇవ్వాలని నటుడు, నిర్మాత ధనుష్ కోరారని.. ఇందుకు ఆయనని విమర్శిస్తూ నయనతార ఓ బహిరంగ లేఖ రాసిన సంగతి తెలిసిందే. అయితే నయనతారను సపోర్ట్ చేస్తూ ఆదివారం ఆమె భర్త విఘ్నేష్ శివన్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా రెండు పోస్టులు పెట్టారు. అందులో ఒక దాంట్లో.."కేవలం మూడు సెకన్లకు ధనుశ్ రూ.పది కోట్లు డిమాండ్ చేసిన వీడియో ఇదే. మీరంతా ఫ్రీగా చూసేయ్యండి" అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశారు. అంతటితో ఆగకుండా... మరో పోస్ట్‌లో.. 2017లో 'నక్క పోడు పోడు రాజా' సినిమా ఆడియో ఫంక్షన్‌లో ధనుష్ మాట్లాడిన వీడియోను కూడా షేర్ చేశారు. అందులో ప్రేమను పంచడం గురించి.. నటీనటులు పనిచేసే చోట ఉండాల్సిన వాతావరణం గురించి ధనుశ్ మాట్లాడారు. ఆ వీడియోకి కౌంటర్‌గా "జీవించండి.. ఇతరులని స్వేచ్ఛగా జీవించనివ్వండి. ప్రేమను పంచండి.. ఓం నమః శివాయ. మీరు చెప్పినవి ముందు మీరు పాటించండి. కనీసం మీ అభిమానుల కోసమైనా" అని పేర్కొన్నారు. అయితే ఈ పోస్టులను కొద్దిసేపటికే విఘ్నేష్ శివన్ తొలగించడం గమనార్హం. మరోవైపు గాయని సుచిత్ర, ధనుశ్ ఎంతో మంది హీరోయిన్లను వేధించారని ఆరోపించారు.


పాపికొండల విహారయాత్రకు వెళుతున్న పర్యాటక బోటు

పాపికొండలకు పోటెత్తిన పర్యాటకులు

దేవీపట్నం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): పాపికొండలు విహారయాత్రకు పర్యాటకుల రద్దీ పెరిగింది. కార్తీకమాసం సందర్భంగా పేరంటాలపల్లిలో ఉన్న శివుడిని దర్శించుకునేందుకు పర్యాటకులు ఇరురాష్ట్రాల నుంచి ఆదివారం భారీగా తరలివచ్చారు. 12 బోట్లలో సుమారు 800 మంది పర్యాటకులు గోదావరి పరీవాహక ప్రాంతాలైన పూడిపల్లి, దేవీపట్నం, మంటూరు, కొండమొదలు తదితర గ్రామాల మీదుగా పాపికొండలు వెళ్లారు. మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారి దర్శనం అనంతరం పోశమ్మగండి బోటుపాయింట్ నుంచి వెళ్లారు. అలాగే పాపికొండలు విహారయాత్రకు వెళ్లే పర్యాటకులు మద్యం తీసుకెళ్లరాదని దేవీపట్నం ఎస్ఐ షరీఫ్ అన్నారు.


రాయవరం నుంచి శ్రీశైలం పాదయాత్ర చేస్తున్న శివస్వాములు.

రాయవరం నుంచి శివస్వాముల శ్రీశైలం పాదయాత్ర

రాయవరం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం పురస్కరించుకుని శివమాల ధరించిన ముగ్గురు శివస్వాములు ఆదివారం రాయవరం అన్నపూర్ణ సమేత శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం నుంచి శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయానికి పాదయాత్ర చేపట్టారు. గ్రామానికి చెందిన గుడాల సూరిబాబు గురుస్వామితోపాటు మరో ఇద్దరు శివస్వాములు రాయవరం నుంచి బయలుదేరి శ్రీశైలం బయలుదేరారు. 12 రోజులపాటు యాత్ర సాగుతుందని గుడాల సూరిబాబు శివస్వామి తెలిపారు. రాయవరం నుంచి పాదయాత్రగా బయలుదేరిన శివస్వాములకు గ్రామంలో శివస్వాములు గ్రామశివారు వరకు భక్తిగీతాలు ఆలపిస్తూ వెళ్లి వీడ్కోలు పలికారు. తొలుతగా శివస్వాములు శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు

కరుణించవయ్యా సత్యదేవా!

రత్నగిరికి పోటెత్తిన భక్తులు

● రూ.70లక్షల ఆదాయం


స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచియున్న భక్తులు

అన్నవరం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధి కార్తీక మాసం, ఆదివారం సెలవుదినం కావడంతో అశేష భక్తజనంతో పోటెత్తింది. రద్దీని దృష్టిలో ఉంచుకుని శనివారంరాత్రి ఒంటిగంట నుంచి వ్రతాలు, రెండుగంటల నుంచి సర్వదర్శనాలు ప్రారంభించారు. ఉదయం 8గంటల వరకు సాధారణంగా ఉన్న రద్దీ 8తరువాత ఊహించని రీతిలో భక్తులు తరలివచ్చారు. ఆదివారం ఒక్కరోజు సుమారు 8వేల జంటలు స్వామివారి వ్రతమాచరించగా వివిధ విభాగాల ద్వారా రూ.70లక్షల ఆదాయం లభించింది. ఈవో రామచంద్రమోహన్ రద్దీ తగ్గేవరకు క్యూలైన్లవద్ద ఉండి పర్యవేక్షించారు. వ్రతంటిక్కెట్లు తీసుకున్న భక్తులను కంపార్ట్‌మెంట్‌లలో ఉంచి వ్రతమండపాలు ఖాళీ అయ్యాక వ్రతం భక్తులను అనుమతిస్తుండడంతో క్యూలైన్లన్నీ సాఫీగా జరుగుతున్నాయి. సుమారు 70వేల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. అంత్రాలయం, యంత్రాలయ దర్శనాలు నిలుపుదల చేశారు.

మధుచందనకు మరో బంగారు పతకం

చింతూరు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో గుత్తుల మధుచందన మరో బంగారు పతకం సొంతం చేసుకుంది. దీంతో మధు చందన కైవసం చేసుకున్న పతకాల సంఖ్య 38కి చేరాయి. గుడివాడ ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో శని, ఆదివారం రెండు రోజులపాటు వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి. 2024-25 నాటి అండర్-19 విభాగంలో +87 కేటగిరి 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో మధుచందన పోటీ పడింది. ఈ క్రమంలో మధు చందన బంగారు పతకం సొంతం చేసుకుంది. చింతూరుకు చెందిన మధు చందన స్థానిక కస్తూర్బా పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈ పోటీల లో మదుచందన బంగారు పతకం కైవసం చేసుకోవడంతో డిసెంబరు 9 నుంచి 15వరకు ఢిల్లీలో జరగబోయే 68వ జాతీయ స్కూల్‌గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2024-25 నాటి పోటీలకు అర్హత సాధించారు. వరుస పతకాలు సాధిస్తున్న మదుచందనకు ఆమెకు శిక్షణ ఇస్తున్న గోలి గంగాధర్‌కు పలువురు అభినందనలు తెలిపారు.


బంగారు పతకంతో మధుచందన

ఆయన రచనలు.. నేటికీ సజీవమే!

» మరణించినా.. నినదిస్తున్న కలం తూటాలు
» అందరి హృదయాల్లో ప్రతిధ్వనిస్తున్న అక్షరాయుధాలు
» నేడు వజ్రాయుధ కవి ఆవంత్స సోమసుందర్ శత జయంతి

(ఆంధ్రజ్యోతి, పిఠాపురం)

'రండి రండి ఉక్కుముక్కు కాకుల్లారా
రండర్రా గద్దల్లారా రండి రండి
సమరంలో క్షతగాత్రుడనై పడిపోయిన
నా శరీరాన్ని తినివేయండి..' అంటూ సోమసుందర్ క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో అరెస్టయి లాకప్‌లో పోలీసు లాఠీ దెబ్బలకు విలవిల్లాడుతున్న సమయంలో ఉరిమిన కలం నుంచి వెలువడడం ప్రారంభించిన మాటల తూటాలు, అక్షరాయుధాలు నేటికీ అందరి హృదయాల్లో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. తెలంగాణా సాయుధ పోరాటం సమయంలోను కలంతో నినదించిన 'వజ్రాయుధ' కవి, విమర్శకుడు, సమీక్షకుడు, అనువాదకుడు, కథా రచయిత, పత్రికా సంపాదకుడు అక్షరతపస్వి, అభ్యుదయవాది డాక్టర్ ఆవంత్స సోమసుందర్ శతజయంతి సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

1924, నవంబరు 18న తూర్పుగోదావరి జిల్లా శంఖవరంలో కాశ్లూరి సూర్యప్రకాశరావు, వెంకాయమ్మ దంపతులకు జన్మించారు. 1929లో పిఠాపురంలోని పినతల్లి ఆవంత్స చిట్టి వెంకాయమ్మ, వెంకట్రావు దత్తత తీసుకున్నారు. దీంతో ఇంటి పేరు మారి ఆవంత్స సోమసుందర్ అయ్యారు. దత్తత తల్లి వెంకాయ్యమ్మకు సాహిత్యంపై ఉన్న ఆసక్తి సోమసుందర్‌కు కలిగింది. 13వ ఏటనే కవిత్వ రచన చేసేలా ఉరికొల్పింది. ప్రాథమిక విద్య పిఠాపురంలోనూ, ఉన్నత విద్యను కాకినాడ పీఆర్ కళాశాలలోనూ చదివారు.

వజ్రాయుధాలు సంధించారు ఇలా..

స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా జరిగిన పోరాటాల్లో సోమసుందర్ చురుగ్గా పాల్గొన్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టయి, తుని సబ్‌జైలులో జైలుశిక్ష అనుభవించారు. జైలులో ఉన్న సమయంలోనే ఆయన అభ్యుదయ కవిత్వం వైపు మరలారు. అక్కడే వజ్రాయుధానికి బీజం పడింది. 1944 నుంచి 48 వరకూ రాసిన కవితలను ఎంపిక చేసి 1949, మార్చిలో వజ్రాయుధాన్ని ముద్రించారు. సమాజంలో ఉద్రిక్తతలు రెచ్చగొడుతుందంటూ 1950, ఫిబ్రవరి 6న అప్పటి ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం వజ్రాయుధాన్ని నిషేధించింది. 1956లో నిషేధాన్ని ఎత్తివేశారు. దీన్ని హిందీ, మరాఠీ భాషల్లో అనువదించారు. ఆరోగ్యం సహకరించకున్నా, ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా 2016, ఆగస్టు 12న మరణించే వరకూ సోమసుందర్ కలం ఆగలేదు. 125కి పైగా గ్రంథాలు, కథానికలు రచించారు. వీటిల్లో గోదావరి జలప్రళయం, కాగళి, వెన్నెల్లో కోనసీమ, మా ఊరు మారింది, జీవనలిపి, ఆర్రుపర్ది తదితరాలు ప్రాచుర్యం పొందాయి. ఆంధ్రరాష్ట్ర ఉద్యమ సమయంలో రాసిన కాహళితోపాటు విజ్ఞానశాస్త్ర, యాత్రాస్థలాలు సందర్శన నేపథ్యాల్లోను, విమర్శనా గ్రంథాలుగా, అనువాదం గ్రంథాలుగా అనేకం రచించారు. కలలు-కన్నీళ్లు పేరిట ఆత్మకథను రాసుకున్నారు. అనారోగ్యానికి గురైనా సహాయకుల సహకారంతో రచనలు కొనసాగించారు. కవులపై రాసిన వ్యాసాలతో కూడిన శరచ్చంద్రిక పుస్తకాన్ని రచించి అప్పటి రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ షష్టిపూర్తి సందర్భంగా బహుమతిగా అందజేశారు. ఇదే ఆయన చివరి రచన.

పరిచయం లేకున్నా అభినందనలకు ముందు

తాను ప్రఖ్యాత కవి, విమర్శకుడు అనే గర్వం ఏనాడు సోమసుందర్‌కు ఉండేది కాదు. ఎవరి రచనలు అయినా బాగున్నప్పుడు వారు తనకు పరిచయం లేకున్నా అభినందించడంలో ముందుండేవారు. తన తోటి సాహితీవేత్తలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో 2001లో సోమసుందర్ లిటరరీ ట్రస్టు ప్రారంభించి ఏటా పురస్కారాలు అందజేస్తూ వచ్చారు. తనకు లభించిన పురస్కారాల ద్వారా వచ్చిన నగదు, తన పేరున ఉన్న ఆస్తులను అమ్మి ఈ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ప్రతిఏటా ఆయా రంగాల్లో ప్రముఖులకు డాక్టర్ ఆవంత్స సోమసుందర్ సాహిత్య పురస్కారం, రాజహంస కృష్ణశాస్త్రి పురస్కారం, రాంషా స్మారక విమర్శక పురస్కారం, గురజాడ కథాప్రభాస పురస్కారాలను ప్రముఖులకు అందజేశారు. తాను మరణించిన తర్వాత ట్రస్టు నిరతంరం కొనసాగాలన్న తపనతో అందుకు తగ్గ ఏర్పాట్లు చేశారు.



పురస్కారాల వెల్లువ

సోమసుందర్‌కు పురస్కారాలు, అవార్డులు, సత్కారాలు లభించాయి. 1979లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సోవియెట్ ల్యాండ్ నెహ్రూ బహుమతిని, 2002లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఆత్మగౌరవ పురస్కారం లభించింది. ఇదే గాక 2008లో ఎన్టీఆర్ జాతీయ స్మారక అవార్డు, రాజ్యలక్ష్మి ఫౌండేషన్ అవార్డు, రాజారామ్ సాహితి పురస్కారం, కళారత్న పురస్కారం, లోక్‌నాయక్ పురస్కారం, గురజాడ 150వ జన్మదిన పురస్కారం, విశాలాంధ్ర విశిష్ట సత్కారాలు పొందగా, పొట్టి శ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం ప్రతిభా పురస్కారం, గౌరవ డాక్టరేట్ పొందారు.


డాక్టర్ ఆవంత్స సోమసుందర్

మా సో.సు అంటారు..

సోమసుందర్ అభిమానులు, స్నేహితులు, పరిచయస్తులు ఆయనను అభిమానంగా సో.సు అని పిలుచుకుంటారు. ఆయన అభిమానంగా తిట్లు తిడితే వాటిని వారు దీవెనలుగా భావించేవారు. సోమసుందర్ తాను మరణించిన తర్వాత తన పార్థీవదేహాన్ని రంగరాయ మెడికల్ కళాశాలకు అందివ్వాలని కోరి అందరికీ ఆదర్శంగా నిలిచారు. కుటుంబసభ్యులు ఆయన కోరికను అమలు చేశారు. ఆయన మరణించి ఎనిమిదేళ్లు దాటుతున్నా సో.సు మాత్రం అందరి హృదయాల్లో చిరస్థాయిగా గూడు కట్టుకునే ఉన్నారు. శత జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటున్నారు.

అయినవిల్లికి పోటెత్తిన భక్తులు


అయినవిల్లి శ్రీసిద్ధివినాయక ఆలయంలో భక్తుల రద్దీ

అయినవిల్లి, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): అయినవిల్లి శ్రీసిద్ధివినాయకస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తడంతో ఆలయం కిటకిటలాడింది. వేకువజామునే స్వామివారికి అభిషేకాలు పూజలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని అలంకరించారు. లక్ష్మీగణపతి హోమం, లఘున్యాసాలు జరిగాయి. సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ మండపాలు భక్తులతో కిక్కిరిశాయి. స్వామివారి దర్శనానికి క్యూలైన్‌లో గంటల కొలదీ భక్తులు బారులు తీరారు. ఆలయ సహాయ కమిషనర్, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో సిబ్బంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక దర్శనాలు రద్దుచేసి భక్తులందరికీ ఉచిత దర్శనం కల్పించారు. కార్తీకమాసం ఆదివారం కావడంతో అయినవిల్లి సిద్ధివినాయక దేవస్థానం వద్ద భక్తులు, వాహనాల రద్దీతో ట్రాఫిక్ స్తంభించింది. ముక్తేశ్వరం సెంటర్ వద్ద కూడా భక్తులు వాహనాలతో రద్దీ నెలకొంది.

లోవ తలుపులమ్మ ఆదాయం రూ.1.91లక్షలు



తుని రూరల్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): లోవ దేవస్థానం ఆదివారం భక్తుల కోలాహలంగా మారింది. పవిత్ర కార్తీక మాసం పర్వదినాలు కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి అమ్మవారి దర్శనార్థం భక్తులు వేలాదిగా తరలివచ్చారు. అమ్మవారిని సర్వాంగత సుందరంగా అలంకరించిన అర్చక స్వాములు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. క్యూలైన్‌లో బారులు తీరిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం ఒక్కరోజే 10వేల మంది పైబడి భక్తులు దర్శించుకోగా ఆలయానికి రూ.1.91లక్షల ఆదాయం సమకూరింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులుప్రత్యేక ఏర్పాట్లు చేయగా రూరల్ పోలీసులు లోవ ప్రాంగణం లో బందోబస్తు ఏర్పాటుచేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చర్యలు చేపట్టారు.

పాదగయలో జడ్పీ సీఈవో పూజలు

పిఠాపురం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కాకినాడజిల్లా పిఠాపురం పట్టణంలోని పాదగయ క్షేత్రాన్ని ఉమ్మడి విశాఖ జిల్లాపరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి ఆదివారం సాయంత్రం సందర్శించారు. పాదగయలోని కుక్కుటేశ్వర, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహూతికా అమ్మవార్లను సతీసమేతంగా దర్శించుకుని పూజలు చేశారు. సీఈవో దంపతులకు వేదపండితులు ఆశీర్వచనాలు పలకగా, ఆలయ అధికారులు ప్రసాదాలు అందజేశారు.


పిఠాపురం పాదగయ క్షేత్రంలో విశాఖ జడ్పీ సీఈవో నారాయణమూర్తి

బాలబాలాజీ దేవస్థానంలో భక్తుల కోలాహలం

మామిడికుదురు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): అప్పనపల్లి బాలబాలాజీ దేవస్థానం ఆదివారం భక్తుల కోలాహలంతో కళకళ్లాడింది. కార్తీకమాసం ఆదివారం కావడంతో అధికసంఖ్యలో స్వామివారి దర్శనానికి భక్తులు బారులుతీరారు. వైనతేయనదిలో స్నానమాచరించి దేవస్థానంలో నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆదివారం ఒక్కరోజు వివిధ ఆర్జిత సేవల టిక్కెట్ల విక్రయాలద్వారా రూ.4,35, 067 ఆదాయం వచ్చిందని సహాయకమిషనర్ ఎం.సత్యనారాయణరాజు తెలిపారు. సహాయ కమిషనర్, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

శివుని చెంత మందుబాబుల చిందులు


పూతిగుంట జలపాతాల వద చిందులు వేస్తున్న మందుబాబులు

వై.రామవరం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): పరమ పవిత్రమైన శివాలయం చెంతనే మందుబాబులు మందుకొడుతూ విహారయాత్రికులను, అయ్యప్పభక్తులను హడలెత్తించిన సంఘటన ఆదివారం అల్లూరి జిల్లా వై.రామవరం మండలం పరిధిలోని పూతిగుంట శివాలయం వద్ద చోటుచేసుకుంది. పూతిగుంటకు సమీపంలోనే చవిటిదిబ్బలలో బ్రాందీషాపు ఉంది. కార్తీకమాసం సందర్భంగా పలు ప్రాంతాల నుంచి పూతిగుంట శివాలయానికి విహారయాత్రికులతోపాటు భవానీ, అయ్యప్పమాలదారు లు ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఇదే సమయంలో ఆదివారం కొందరు మందుబాబులు ఇక్కడికి వచ్చి జలపాతాల వద్ద మందుకొడుతూ చిందులు వేస్తూ కేకలు వేయడంతో భక్తులు భయభ్రాంతులకు గురవుతూ ఆందోళన చెందారు.

వలస ఆదివాసీల సమస్యను పరిష్కరించండి


కేంద్ర గిరిజన శాఖ మంత్రి జ్యూరల్ ఓరాంని సన్మానిస్తున్న ఆదివాసీ వికాస సంఘం నాయకుడు పొడియం ధన బృందం

చింతూరు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గడ్ నుంచి వలస వచ్చి తెలుగు రాష్ట్రాలలో జీవిస్తున్న వలస ఆదివాసీల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదివాసీ వికాస సంఘ నాయకుడు పొడియం ధన కోరారు. ఈ మేరకు తమ బృందం ఆదివారం ఢిల్లీలో స్వర్ణ జయంతి ఆడిటోరియంలో కేంద్ర గిరిజనశాఖ మంత్రి జ్యూరల్ ఓరాంని కలసి వినతి పత్రం ఇచ్చినట్లు ఆంధ్రజ్యోతికి పొడియం ధన తెలిపారు. వలస ఆదివాసీల సంతతికి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో ఉన్నత చదువులకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. భారతీయులైన వలస ఆదివాసీలు తెలుగు రాష్ట్రాలలో ద్వితీయ శ్రేణి పౌరులుగా జీవించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. వలస ఆదివాసీల సమస్యలు తెలుసుకున్న కేంద్రమంత్రి జ్యూరల్ ఓరాం ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని తమకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా వలస ఆదివాసీల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసిన పులుగుజ్జు సురేష్‌కు గిరిజన శాఖ మంత్రి చేతుల మీదుగా బిర్సా ముండా జాతీయ అవార్డు ప్రదానం చేశారన్నారు. లిబ్బు డైరెక్టర్ ఏసురత్నంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా హాకీ పోటీలు

కాకినాడ అర్బన్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కాకినాడ డీఎస్ఏ మైదానంలో జరుగుతున్న 68వ రాష్ట్రస్థాయి అండర్-19 హాకీ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం రెండోరోజు హోరాహోరీగా సాగాయి. పలు జిల్లాల మధ్య పోటీ ఉత్కంఠభరితంగా జరిగింది. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన విజేతలను జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని పాఠశాలల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి లంకా జార్జి తెలిపారు.

రెండోరోజు సెమీఫైనల్స్‌లో విజేతలు

బాలికల విభాగంలో విశాఖపై అనంతపురం 3.1 తేడాతో విజయం సాధించింది. వైఎస్ఆర్ కడప జిల్లా జట్టుపై తూర్పుగోదావరి జట్టు 3.0తేడాతో గెలిచింది. సోమవారం ఫైనల్స్‌లో మొదటి మ్యాచ్‌లోతూర్పు, అనంతపురం తలపడనున్నాయి. విశాఖ, వైఎస్ఆర్ కడపజట్టు పోటీ పడనున్నాయి. బాలుర విభాగంలో సెమీఫైనల్స్‌లో కడపపై తూర్పుగోదావరిజట్టు 4.0 స్కోర్‌తో విజయం సాధించింది. అనంతపురంపై విశాఖ 7.2తేడాతో విజయం సాధించింది. సోమవారం ఫైనల్స్‌లో కడప, అనంతపురం జట్లు మొదటిమ్యాచ్‌లో విశాఖ, తూర్పుగోదావరి మూడోమ్యాచ్‌లో తలపడనున్నాయి.


రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు

అవును.. నిజంగా తాను అదృష్టవంతుడినే..

● శెట్టిబలిజ కార్తీక వన సమారాధనలో మంత్రి సుభాష్

కాకినాడ సిటీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : అవును.. నిజంగా తాను అదృష్టవంతుడినేనని, పార్టీ కోసం తానుచేసిన కృషిని, కష్టాన్ని గుర్తించి స్వర్ణాంధ్ర సృష్టికర్త చంద్రబాబు, డైనమిక్ నేత పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారాలోకేష్ తనకు టిక్కెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా, మంత్రిగా అవకాశం కల్పించారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆదివారం కాకినాడ మెక్లారిన్ హైస్కూల్ గ్రౌండ్‌లో కాకినాడజిల్లా శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సుభాష్ మా ట్లాడుతూ తాను రాజకీయాలకు కొత్త ఏమోగాని, సేవా కార్యక్రమాలకు కొత్త కాదన్నారు. శెట్టిబలిజ జాతి ఐక్యతకు, అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. బీసీల సంక్షేమంకోసం రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.39 వేల కోట్లు కేటాయించిందన్నారు. గీత కార్మికులను ఆదుకునేందుకు 10శాతం లిక్కర్ షాపులు కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబులు మాట్లాడుతూ ఆర్థిక రాజకీయ పరిపుష్టి ఉంటేనే నేటి ఆధునిక యుగంలో రాణించగలమన్నారు. అనంతరం మంత్రి సుభాష్‌ను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘ నాయకులు చొల్లంగి వేణుగోపాల్, వాసంశెట్టి రాజేశ్వరరావు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, వొమ్మి బాలాజీ, యనమదల రవి, పెంకే శ్రీనివాస బాబా, గుబ్బల తులసికుమార్, పెంకే సత్తిబాబు, పెద్దింశెట్టి వెంకటేశ్వర్లు, గుత్తుల శ్రీనివాస్, మేడిశెట్టి చిన్ని, దొడ్డి వీరేంద్ర, కడలి ఈశ్వరి, కుడుపూడి వెంకటలక్ష్మి, రాయుడు దుర్గ, పలువురు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

దొంగతనం నెపంతో కొడవలితో దాడి

● టీడీపీ కార్యకర్తపై హత్యాయత్నం

ఎటపాక, నవంబరు17(ఆంధ్రజ్యోతి): తనపై తరచూ దొంగతనం నెపం వేస్తున్నాడని, ఆవేశంతో ములకల నాగరాజు అనే వ్యక్తి టీడీపీ సీనియర్ కార్యకర్తపై కొడవలితో దాడిచేసి, హత్యాయత్నంకు ప్రయత్నించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుండాల కాలనీ చెందిన సాయిలు బాబు గ్రామంలో ని ఓ రైతు వద్ద భూమితోపాటు సాగునీటికి మోటారు, పైపు గొట్టాలను కౌలుకు తీసుకున్నాడు. ఈ ఏడాది మేనెలలో కౌలు ఒప్పందం పూర్తి కావడంతో కౌలు రైతుకు సాయిలు బాబు నీటి గొట్టాల్లో 13 గొట్టాలు తక్కువగా ఇచ్చాడు. ఈవిషయంపై సాయిలుబాబు ములకల నాగరాజుని తన గొట్టాలు ఏమైనా తీశావా అని అడుగుతున్నాడు. ఆదివారం మరోమారు అడగడంతో నాగరాజు తనపై దొంగతనం నెపం వేస్తున్నావంటూ కోపోద్రిక్తుడై తన ద్విచక్ర వాహనంలో ఉన్న కొడవలితో సాయిలు బాబుపై దాడి చేశాడు. దాంతో ఆయన చెంప భాగంలోని చెవి కింద తీవ్రగాయమైంది., వెంటనే సాయిలు బాబుని భద్రాచలంలోని ఓ వైద్యశాలకు తరలించారు. గాయంకు 15కుట్లు వేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాస్కెట్‌బాల్ పోటీలకు పిఠాపురం విద్యార్థుల ఎంపిక

పిఠాపురం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తాటిపాకలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాక్సింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పిఠాపురం పట్టణంలోని లిటిల్ సోల్జర్స్‌స్కూలు పదోవ తరగతి విద్యార్థిని బి.నాగరుతిక 46 కిలోల విభాగంలో, బాష్యం స్కూలు 9వ తరగతి విద్యార్థి జేఆర్ అరుణ్ 70కిలోల విభాగంలో జరిగిన పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 19 నుంచి 21వరకూ మచిలీపట్టణంలో జరిగే బాక్సింగ్‌పోటీల్లో పాల్గొంటారు.


బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

అదుపుతప్పిన ద్విచక్రవాహనం

● విద్యుత్ దిమ్మను ఢీకొని వ్యక్తి మృతి

కాకినాడక్రైం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కాకినాడలో ద్విచక్రవాహనం అదుపు తప్పి ఎలక్ట్రిక్ పోల్ దిమ్మను ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పశ్చిమగోదావరిజిల్లా పోడూరుకు చెందిన బెల్లాని సుదర్శన్(40) వివాహితుడు. భార్యతో విడాకులు కావడంతో మూడేళ్లుగా కాకినాడ జగన్నాథపురం ఘాటీ సెంటర్‌లోని తన అమ్మమ్మ ఇంటివద్ద ఉంటూ ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం బయటకు వెళ్లొస్తానని ఇంటి వద్ద చెప్పి బైక్‌పై బయలుదేరాడు. ఎన్‌టీఆర్ వారధిపై నుంచి వార్ఫు రోడ్డువైపు తిరుగుతుండగా అదుపుతప్పి వంతెన ప్లాట్‌ఫాంపైన ఉన్న ఎలక్ట్రిక్ పోల్ దిమ్మను బలంగా ఢీకొట్టాడు. దీంతో అతను తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. వన్‌టౌన్ సీఐ నాగదుర్గారావు సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించారు. వన్‌టౌన్ పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు.


మృతి చెందిన బెల్లాని సుదర్శన్

రాజమహేంద్రవరం
• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి
ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

భక్తులతో పోటెత్తిన ప్రాచీన ఆలయాలు



లక్ష్మీగణపతిని దర్శించుకున్న కాకినాడ జిల్లా బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు జగన్నాథరావు దంపతులు

బిక్కవోలు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం మూడో ఆదివారం సందర్భంగా బిక్కవోలులోని ప్రాచీన ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. లక్ష్మీగణపతి ఆలయంలో కాకినాడ జిల్లా బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు, విశ్రాంత డీఎల్‌పీవో ఎర్నగుంట్ల విజయజగన్నాథరావు, గిరిజా దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. నిత్యాన్నదాన పథకానికి రూ.20 వేలు విరాళంగా అందించారు. వారికి ఆలయ ఈవో ఆకెళ్ల భాస్కర్ స్వామివారి చిత్రపటాన్ని అందించి వేద ఆశీర్వచనాలు అందజేశారు.

జానారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు కుందూరు జానారెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కలుసుకుని ఆయన యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ కుటుంబానికి జానారెడ్డి ఆత్మీయులని తన తండ్రి మూలారెడ్డితో కలిసి ఆయన అనేక పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేశారని అన్నారు. హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఆయన్ను మర్యాద పూర్వకంగా కలవడం ఆనందంగా ఉందన్నారు.



హైదరాబాద్‌లో జానారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



బలభద్రపురంలో ఆందోళన చేస్తున్న బాధితులు

ఇల్లు ఉన్నా నిషేధిత జాబితాలో పెట్టారని..

బలభద్రపురం గ్రామస్థుల ఆందోళన

బిక్కవోలు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): తమకు సొంత ఇళ్లు వున్నా గత ప్రభుత్వం జరిపిన సర్వేలో ఇళ్ల సర్వే నెంబర్లను నిషేధిత జాబితాలో వుంచారంటూ బలభద్రపురంలోని పలువురు గ్రామస్తులు ఆదివారం విలేకర్ల వద్ద వాపోయారు. దీంతో తమ ఇళ్లపై బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదని, అందువల్ల తమ పిల్లల పెళ్లిళ్లు చేయలేకపోతున్నామన్నారు. దీనిపై పలుమార్లు బిక్కవోలు తహశీల్దార్ కార్యాలయం, రాజమహేంద్రవరం కలెక్టరేట్‌కు వెళ్లినా పట్టించుకోలేదన్నారు. ఈ విషయంలో కూటమి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. త్వరలో ఆయన్ను కలుస్తామని బాధితులు కొమరన గంగారావు, ప్రసాదుల నాగేశ్వరరావు, బాలకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు తెలిపారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

రాజమహేంద్రవరం రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట గ్రామం డి బ్లాక్‌లో గారపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు జరిపారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ హెల్త్‌వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ హాజరయ్యారు. సభ్యత్వ నమోదును పరిశీలించారు. కార్యక్రమంలో టీడీపీ రూరల్ అధ్యక్షుడు ఎం.ప్రసాద్, డి.రమేష్, పెండ్యాల రామకృష్ణ, బొప్పన నానాజీ పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ విద్యార్థి ఆచూకీ లభ్యం

రంగంపేట, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): రంగంపేట ఎస్సీ హాస్టల్ ఏడో తరగతి విద్యార్థి కొమ్మూరి వెంకట అర్జున్ ఆచూకీ లభ్యమైనట్టు అనపర్తి సీఐ సుమంత్ తెలిపారు. శుక్రవారం హాస్టల్ నుంచి ఆడుకోవటానికి వెళ్లి రాకపోవడంతో శనివారం రాత్రి హాస్టల్ వార్డెన్ రామకృష్ణ పోలీసుస్టేషన్‌లో మిస్సింగ్ కేసు పెట్టారు. దీంతో పోలీసులు దుర్గాడ గ్రామంలో ఆచూకీ కోసం యత్నించగా రాలేదని తెలిసింది. అన్నవరంలో ఉంటున్న విద్యార్థి మేన త్తకు ఇది తెలియడంతో పోలీసులకు ఆమె సమాచారం అందించారు. ఆదివారం రంగంపేట తహశీల్దార్ ఉండవిల్లి రంజిత్‌కుమార్ సమక్షంలో పోలీసులు, హాస్టల్ వార్డెన్ రామకృష్ణ విద్యార్థి తల్లికి అప్పగించారు.

మూడు మండలాల రజక సంఘాల ఎన్నిక

సీతానగరం, నవంబర్ 16(ఆంధ్రజ్యోతి): రాజానగరం నియోజకవర్గంలోని మూడు మండలాలకు సంబంధించి రజక సంఘాలను ఎన్నుకున్నారు. ఆదివారం బొబ్బిల్లంక గ్రామంలోని దోసపల్లి శ్రీనివాస్ స్వగృహంలో రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు మాత సీతారాముడు సమక్షంలో కమిటీలను ఎన్నుకున్నారు. సీతానగరం రజక సంఘ అధ్యక్షుడిగా దోసపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా వేల్పూరి శ్రీనివాసరావు, కార్యదర్శిగా వి.దుర్గాప్రసాద్, గౌరవ అధ్యక్షుడు బుడంపర్తి సత్యనారాయణ ఎంపికయ్యారు. రజక సంఘం మండల అధ్యక్షులుగా గంగరాజులు శ్రీనివాస్, రావులుపూడి సుబ్రహ్మణ్యం, కోరుకొండ మండల సంఘం అధ్యక్షులుగా పెనుగొండ రాంబాబు, గౌరవ అధ్యక్షులుగా పెనుగొండ వెంకటరత్నం ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఉచ్చిలి రామచంద్రరావు, చింతపల్లి రమణ, దోసప్లల దుర్గారావు, దోసపల్లి శివకుమార్, కమిడి సుబ్రహ్మణ్యం, పాతరగడ్డ దిలీప్, కలిదిండి సురేష్, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

గోకవరం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): గోకవరంలో ఆదివారం ఈపీఎస్ 95 పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలిపారు. ఈ పథకం ప్రారంభించి 29 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ప్రభుత్వ రంగ పరిశ్రమలలో పని చేసిన కార్మికులు, ఉద్యోగులకు రూ.1000 నుంచి రూ.3,500 మాత్రమే పెన్షన్ వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈపీఎస్95 పెన్షనర్ల విద్రోహ దినంగా పాటిస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ రిటైర్డ్ యూనియన్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం క్వారీ సెంటర్‌లో ఆదివారం మన బాధ్యత ఫౌండేషన్ అధ్యక్షుడు గారా అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సంజీవని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు.రక్తదానం విషయంలో ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలన్నారు. రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్య, రామకృష్ణ, సుధాకర్, హారిక, శ్రీకాంత్, జ్యోత్స్న ,శిరీష్, రాజేష్, సంజీవని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రాజు, మేఘన రాజు, నాని పాల్గొన్నారు.

సీఐ వెంకటేశ్వరరావును కలిసిన కాంగ్రెస్ నాయకులు

కడియం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ నాయకులు ఆదివారం కడియం సీఐ వెంకటేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిసారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ తాడాల కొండ్రాజు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జేటీ రామారావు, మండలాధ్యక్షుడు పి.సత్యనారాయణరాజు, బండారు వెంకన్న, ఉలిశెట్టి సత్తిబాబు పాల్గొన్నారు.

కోడిపందాలు ఆడుతున్న ఎనిమిది మంది అరెస్టు

సీతానగరం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెలమపేట శివారున కోడిపందాలు ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసినట్టు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి ఏడు సెల్‌ఫోన్‌లు, రెండు పందెం కోళ్లు రూ.1,940 స్వాధీనం చేసుకున్నామన్నారు.

వంగలపూడి ర్యాంపు మూత
ర్యాంపు వద్ద కూలీలు, ట్రాక్టర్ డ్రైవర్లు వంట వార్పు

సీతానగరం, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): వంగలపూడి ఇసుక ర్యాంపు రెండురోజులుగా నిలిచిపోయింది. కూలీలు, ట్రాక్టర్ డ్రైవర్లు నిరసన వ్యక్తం చేసి ఇరువురికి కలిపి ట్రాక్టరుకు రూ.500 చేయాలని డిమాండ్ చేయడం,యాజమాన్యం అంగీకరించకపోవడంతో స్టాక్‌పాయింట్ వద్దకు ఇసుక చేరకపోవడంతో ఇసుక రవాణా ఆగిపోయింది. కూలీలు, ట్రాక్టర్ డ్రైవర్లతో యాజమాన్యం చర్చలకు రాకపోవడంతో ఆదివారం కూలీలు, ట్రాక్టర్ డ్రైవర్లు ర్యాంపు వద్దనే వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. అయినా యాజమాన్యం సంప్రదింపులకు రాలేదు. సాయంత్రం లోపు ఇద్దరిని సమన్వపర్చి సమస్యను పరిష్కరిస్తామని తహశీల్దార్ కార్మికులకు తెలిపినా ఆచరణకు నోచుకోలేదు. ఒక పక్క కూలీలు, ట్రాక్టర్ డ్రైవర్లు నిరసన వ్యక్తం చేస్తుంటే మరొక పక్క యాజమాన్యం మాత్రం ర్యాంపు వద్ద మిషన్లను నిలిపి వేసి ర్యాంపును నిలిపివేశారు. ఈ విషయమై సీతానగరం తహశీల్దార్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా రేటు పెంచమని కూలీలు, ట్రాక్టర్ డ్రైవర్లు.. యజమానులను కోరుతున్నారు. 15 రోజులు సక్రమంగా నడిస్తే ఎంతోకొంత పెంచుతామని, ప్రస్తుతం పెంచలేమని యాజమాన్యం చెబుతోంది. దీంతో ఇద్దరికీ సమన్వయం కుదరడం లేదు. ఎంత ప్రయత్నించినా సమస్య పరిష్కారం కావడం లేదు. అందుచేత ఈ విషయాన్ని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్టు ఆయన తెలిపారు.

నేడు కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్

రాజమహేంద్రవరం రూరల్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు డివిజన్, మండల స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరిస్తారన్నారు.



ఎమ్మెల్యే బత్తుల దంపతులకు వేదాశీర్వచనం అందజేస్తున్న దృశ్యం



కడియంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



లాలాచెరువు పుష్కరవనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

వనసమారాధనలతో ఐక్యత

- మంత్రి కందుల దుర్గేష్
- పలుచోట్ల కార్తీక వన సమారాధనలు
- సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు
- విజేతలకు బహుమతుల ప్రదానం

నిడదవోలు/పెరవలి, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కార్తీక వన సమారాధనలు మనలోని ఐకత్యకు నిదర్శనమని రాష్ట్ర సాంస్కృతిక శాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం నిడదవోలు పట్టణ, మండలంలో జరిగిన పలు వనసమారాధనలకు ఆయన విచ్చేసి మాట్లాడారు. కార్తీక వన సమారాధనతో ఆధ్యాత్మిక శోభ వెల్లువిరుస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, తెలుగుదేశం, జనసేన, బీజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పెరవలి మండలం కానూరు అగ్రహారంలో పిరమిడ్ కేంద్రం వద్ద నిర్వహించిన వన సమారాధనకు మంత్రి దుర్గేష్ విచ్చేశారు. సమీపంలోని శివాలయాన్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

వేద సంస్కృత కళాశాలలో..

కొవ్వూరు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరులోని ఆంధ్రా గీర్వాణ విద్యా పీఠంలోని వేద సంస్కృత కళాశాలలో ఆదివారం సహస్ర బ్రాహ్మణ కార్తీక వన సమారాధన నిర్వహించారు. బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి మురళీకృష్ణ అధ్యక్షతన, పండితుడు బొర్రా సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో తులసీధాత్రి పూజతో వన సమారాధన ప్రారంభించారు. వక్తల ప్రసంగాల అనంతరం నిర్వహించిన శనివారపు అంజనా సువర్చల సంగీత విభావరి, వంశీక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మహిళలకు ఆటల పోటీలు, పిల్లలకు క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమంలో దోర్భల ప్రభాకరశర్మ, పులగుర్త శర్మ, బత్తేపూడి సుబ్బారావు, పిల్లలమర్రి సర్వేశ్వరరావు, డీఆర్ఎస్ఎన్ శాస్త్రి, పాలకోడేటి సత్యనారాయణమూర్తి, రంగావఝల నాగభూషణశర్మ పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: చివటం రైల్వే గేటు సమీపంలో చెట్లలో కార్తీక పూజలు జరిపి, పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు.పాలంగిలోని షిర్డీనగర్‌లో సాయిబాబా ఆలయం వద్ద స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక పూజలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అన్నసమారాధన నిర్వహించారు. పాలంగి శివాలయం వద్ద, ఉండ్రాజవరంలోని చివటం రోడ్డులో, సత్యవాడలో, దమ్మెన్నులో కార్తీక వనసమారాధనలు నిర్వహించారు.

బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం..

దివాన్‌చెరువు, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): లాలాచెరువు సమీపంలోని పుష్కరవనంలోని హరితవనంలో జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వనసమారాధనకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. బీసీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. సంఘ అధ్యక్షుడు కొల్లు గోవిందు మాట్లాడుతూ జిల్లా సంఘం భవనానికి స్థలం కేటాయించి, నిర్మించాలని, బీసీ జనగణన జరిపి ఆ దామాషాలో బీసీలకు అన్నిరంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానాలు చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపి మార్గాని భరత్‌రామ్, గుత్తుల వీరబ్రహ్మం, కంచెపు జయరాజు, నీల రాంబాబు పాల్గొన్నారు.

కడియంలో సాహితీ సమారాధన

కడియం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కడియం-వెంకయ్యపేట రోడ్డులో బోణం సత్యనారాయణ తన నర్సరీలో సాహితీ సమారాధన ఏర్పాటు చేశారు. దీనికి పలువురు కవులు, రచయితలు, పండితులను ఆహ్వానించి కవి సమ్మేళనం నిర్వహించారు. డి.నీలకంఠరావు పర్యవేక్షణలో బులుసు సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సాహితీసభలో కవులు తమ రచనలను వినిపించారు. మహిళలు గీతాలు ఆలపించారు. డీసీసీబీ మాజీ ఛైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లాడుతూ కవిత్వానికి ఆదరణ తగ్గుతున్న ఈ కాలంలో ఇటువంటి కార్యక్రమాలు చాలా అవసరమన్నారు. అనంతరం సత్యనారాయణను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, చిలుకూరి శ్రీనివాసరావు, గిరజాల బాబు, వెలుగుబంటి రఘురామ్(నాని), అడపా సుబ్రహ్మణ్యం, ఆదిత్య కాలేజీ కరస్పాండెంట్ గంగిరెడ్డి, నాగిరెడ్డి, కొత్తూరి కృష్ణ, సుదర్శన్, ఖాదర్‌ఖాన్ పాల్గొన్నారు.

బూరుగుపూడి మామిడితోటలో..

కోరుకొండ, నవంబరు17(ఆంధ్రజ్యోతి): బూరుగుపూడి మామిడితోటలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి బ్రాహ్మణ వన సమారాధన జరిగింది. కోరుకొండ, గోకవరం, సీతానగరం మండలాల్లోని అనేక గ్రామాల నుంచి బ్రాహ్మణులు కుటుంబాలతో సహా వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఉసిరిక పూజ, వేంకటేశ్వరస్వామి శాంతి కల్యాణంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దంపతులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కూట మి ప్రముఖులు విచ్చేశారు. బ్రాహ్మణ సమాజానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో లక్ష్మీనరసింహ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు కొత్తపల్లి భాస్కరరామ్, డాక్టర్ పెద్దింటి అరుణ్‌ప్రసాద్, పెదపాటి గిరిధరాచార్యులు, పెందుర్తి అభిరాం, కాపవరం, కోరుకొండ సర్పంచ్ లు జాజుల రాము, కర్రి లక్ష్మిన రేజ, జడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, మేడిశెట్టి శివరాంపాల్గొన్నారు.



నిడదవోలులో బహుమతులు అందజేస్తున్న మంత్రి దుర్గేష్

కమ్మ సామాజిక వర్గం ఆధ్వర్యంలో...

రాజానగరం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లా కాకతీయ అసోసియేషన్ ఫర్ మ్యాన్ కైండ్ మోరల్స్ అండ్ ఎచీవ్‌మెంట్స్ ఆధ్వర్యంలో చక్రద్వారబంధం-మేడపాడు రోడ్డులోని పండ్ల తోటలో కమ్మ మహాజనుల కార్తీక వనసమారాధన నిర్వహించారు. దీనికి రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కమ్మ సామాజిక వర్గీయులు తమ కులంతో పాటు ఇతర కులాల్లో వెనుకబడి ఉన్నవారికి చేయూతనందించే తత్వం కలవారని అన్నారు. గతంలో గ్రామస్థులంతా ఐకమత్యంతో వన సమారాధనలు జరిగేవని, ప్రస్తుత కాలంలో కులాల వారీగా జరుగుతున్నాయన్నారు. కమ్మ వర్గీయుల అవసరాలకు అనుగుణంగా మూడు ఎకరాలు భూమిని ఉచితంగా సమకూర్చిన జీఎస్ఎల్ వైద్యా విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావును ఎంపీ కొనియాడారు. అనంతరం ఎంపీని ఘనంగా సత్కరించారు. రుడాఛైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి మాట్లాడుతూ కమ్మ వారి ఆత్మగౌరవానికి చిహ్నమైనటువంటి ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుచుకుంటానన్నారు. తిరుమల విద్యాసంస్థల అధినేత నున్న తిరుమలరావు మాట్లాడుతూ కమ్మ సామాజిక వర్గంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లోని పిల్లల చదువుల ఫీజుల్లో రాయితీ కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో గన్ని కృష్ణ, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు గోలి రామారావు, చుండ్రు వరప్రకాశ్, కోనేరు మురళి, గారపాటి రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే రాజానగరంలో కాపు సామాజిక వర్గంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన సమారాధనలో పలువురు ప్రముఖులు అధిక సంఖ్యలో తరలివచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం: ఎంపీ



పాత్రికేయుల కుటుంబసభ్యులతో ఎంపీ పురందేశ్వరి

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): సమాజ హితాన్ని కోరే జర్నలిస్టులు ప్రభుత్వాలకు ప్రజలకు అనుసంధాన కర్తలని రాజమహేంద్రవరం ఎంపీ దుగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రాజమహేంద్రవరం పుష్కరవనంలో ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పాత్రికేయుల కార్తీక వన సమారాధనకు హాజరై మాట్లాడారు. సమాజంలో ఎంతో కీలకమైన పాత్ర పాత్రికేయులు పోషిస్తున్నారన్నారు. జర్నలిస్టులకు రాజకీయ వ్యవస్థకు ఉన్న అనుబంధం మరింత పటిష్టం కావాలన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం వేదికపై చిన్నారుల ప్రదర్శనలు అలరించాయి. హౌసీ, లక్కీడిప్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్, గన్ని కృష్ణ, సీసీసీ ఎండీ పంతం కొండలరావు, హాస్యనటుడు భద్రం, ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ బుడ్డిగ రవి, బీజేపీ నాయకులు బొమ్ముల దత్తు, క్షత్రియ బాలసుబ్రహ్మణ్య సింగ్, అడబాల రామకృష్ణారావు, హారిక, రేలంగి శ్రీదేవి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కుడుపూడి పార్థసారథి, గౌరవాధ్యక్షుడు మండేల శ్రీరామ్మూర్తి, జర్నలిస్టులు అయ్యప్ప, ఎస్ఎస్ఎస్ సత్యనారాయణ, కె.రాజబాబు, ఎన్‌టీవీ శ్రీనివాస్, గోపి, ఎంటీవీ సారథి, కె.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వనసమారాధనలో ఎంపీ

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి):కార్తీక వనసమారాధనల్లో ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటోనగర్ పుష్కరవనంలో ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్, లక్ష్మీ నృసింహ గాయత్రి బ్రాహ్మణ సమాఖ్య, కాకతీయ అసోసియేషన్ ఫర్ మ్యాన్‌కైండ్ మోరల్స్ అండ్ అచీవ్‌మెంట్స్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా భట్రాజుల సంఘం, నగర పద్మశాలి సేవా సంఘం, సిటీ గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వనసమారాధనల్లో పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో జ్ఞాన సముపార్జన

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు
విద్యార్థులకు పలు రకాల పోటీలు

రంగంపేట, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): జ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు దోహదపడతాయని రంగంపేట హైస్కూల్ క్రాఫ్ట్ టీచర్ బి.లక్ష్మి అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం రంగంపేట శాఖా గ్రంథాలయంలో పేపర్ క్రాఫ్ట్ పోటీలు జరిపారు. ఈ సందర్భంగా లక్ష్మీ, గ్రంథాలయాధికారి కోటేశ్వరరావు మాట్లాడారు. పేపర్‌క్రాఫ్ట్ పోటీలకు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిక్కవోలు: ఎంతో మంది పోరాటాలతో గ్రంథాలయాలు ఏర్పాటయ్యాయని కొంకుదురు శాఖా గ్రంథాయాధికారి ఎన్.బాల తెలిపారు. గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య స్వగ్రామమైన కొంకుదురులో నిర్వహిస్తున్న 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేసిన ఉద్యమ ప్రముఖులను స్మరించుకున్నారు.

కడియం: కడియం శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ శెట్టిపల్లి శ్రీదేవి నిర్మల ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం, మన సంస్కృతి సంప్రదాయాల అంశంపై పో టీలు జరిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సభ్యులు యాగన రాజేశ్వరరావు, బొర్రా రామకృష్ణ, భాస్కరరావు, చిలుకూరి వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం కల్చరల్: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా దానవాయిపేట మహిళా గ్రంథాలయంలో మహిళల రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై చర్చ జరిగింది. విద్యార్థులతో సండే స్టోరీ టైమ్ కార్యక్రమం నిర్వహించారు. గౌతమి గ్రంథాలయంలో పేరిశెట్టి శ్రీనివాస్ కేదారనాథ్ సింగ్ హిందీలో రాసిన నవలను- తాకట్టులో రఘునాథ్ పేరుతో తెలుగులోకి అనువదించి ఆవిష్కరించారు. సభలో కవి, రచయిత కాలెపు గణేష్‌రామ్ గ్రంథాలయానికి రూ.25 వేల విరాళం అందించారు. కార్యక్రమంలో డాక్టర్ కర్రి రామారెడ్డి, అరిపిరాల నారాయణరావు, డాక్టర్ కాలెపు గణేష్‌రామ్ పాల్గొన్నారు.



కడియంలో చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న చిన్నారులు



కొంకుదురులో అయ్యంకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

న్యాయ విజ్ఞాన సదస్సు

ధవళేశ్వరం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కోర్టుల్లో బాధితులకు సత్వర న్యాయం అందేలా సహాయం అందజేయనున్నట్టు విశ్రాంత న్యాయమూర్తి పెంటపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం సాయంత్రం స్థానిక దివ్యజ్ఞానసమాజ భవనంలో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని చట్టాలపై అవగాహన కలిస్తూ న్యాయ సలహాలు, సూచనలు అందజేశారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందజేస్తానని తెలిపారు. సీనియర్ అడ్వకేట్ పి.లీల మహిళా సమస్యలపై అవగాహన కల్పించారు.

కళాకారులకు ఆత్మీయ సత్కారం



రాజమహేంద్రవరం కల్చరల్ నవంబరు 17(ఆంధ్రజ్యోతి): అక్కినేని నగేశ్వరరావు నాటక కళా పరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు సహస్ర చంద్రదర్శనం సందర్భంగా హైదరాబాదు యువ కళావాహిని నిర్వహణలో జిత్ మోహన్‌మిత్ర కళావేదిక సహకారంతో స్థానిక విక్రమ హాలులో ఆదివారం కళాకారులకు ఆత్మీయ సత్కారం చేశారు. రొటేరియన్ పట్టపగలు వెంకట్రావు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమానికి యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, సినీ విజ్ఞాన విశారద ఏస్వీ రామారావు(హైదరాబాదు), దేవీ ఉపాసకులు కుందా మాస్టారు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీపాద జిత్‌మోహన్‌మిత్ర, జంగారెడ్డిగూడెం జానపద కళాకారులు యడ్ల వెంకట్రావు, కత్తిపూడికి చెందిన నటుడు ఏడిద శాంతకుమార్‌బాబులను ఘనంగా సత్కరించారు. కళారత్న పీవీఎస్ కృష్ణారావు, జామలాపురం రాధాకృష్ణ సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.ఏసుబాబు, హమీద్, జగపతి, ఏఎస్ ఆనంద్, పోస్టల్ ప్రసాద్, గుంటూరు శ్రీనివాసరావు, సుక్కురెడ్డి శ్రీనివాసరావు, డీఎస్ శ్రీనివాసరావు తదితరుల పాల్గొన్నారు.

రామ్మూర్తి నాయుడు మృతికి సంతాపం

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు సోదరులు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు మృతికి పలువురు సంతాపం తెలిపారు. రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరమన్నారు.రామ్మూర్తి నాయుడు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మాజీ ఎమ్మె ల్యే ఆదిరెడ్డి భవాని, మాజీ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ అన్నారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామ్మూర్తి నాయుడు మృతి తీరని లోటని సంస్థ అధ్యక్షుడు రుంకాని వెంకటేశ్వరరావు అన్నారు.వృద్ధాశ్రమంలో రామ్మూర్తినాయుడు చిత్రపటానికి నిర్వాహకుడు గుబ్బల రాంబాబు ఆదివారం పూల మాల వేసి నివాళులర్పించారు.

సినిమా గైడ్

(రాజమహేంద్రవరం)

శ్యామల	: కంగువా
సూర్యామినీ	: వెనమ్, సింగం ఎగైన్
సూర్యాప్యాలస్	: కంగువా
స్వామి	: అమరన్
శివజ్యోతి	: మట్కా
అనుశ్రీ(సాయికృష్ణ)	: క
రాజా	: మట్కా
ఊర్వశి	: కంగువా
రంభ	: సత్యం సుందరం
మేనక	: జితేందర్‌రెడ్డి, జాతర
అప్సర	: మట్కా
కుమారి	: దేవర
అశోక	: లక్కీభాస్కర్
వీఎస్ మహల్(నామవరం)	: కంగువా
మురళీకృష్ణ(ధవళేశ్వరం)	: మట్కా
వెంకటసూర్య(కడియం)	: కంగువా
సత్యగౌరి (అనపర్తి)	: కంగువా
సూర్యశ్రీ (అనపర్తి)	: మట్కా
ఫార్చ్యూన్ సినిమాస్(రాజానగరం)	: మట్కా
రామకృష్ణ(కోరుకొండ)	: ---
గీతాసినిమాస్ (సీతానగరం)	: ---
శ్రీనివాస (గోకవరం)	: అమరన్
టీడీ సినీ మ్యాక్స్ (గోకవరం)	: మట్కా
లలితామహల్(రంపచోడవరం)	: మట్కా
నవయుగ(చింతూరు)	: -----



మంత్రి దుర్గేష్ పెద్ద మనసు..



నిడదవోలు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన వ్యక్తిని కాపాడి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ పెద్ద మనసు చాటుకు న్నారు. నిడదవోలు మండ లం డి.ముప్ప వరం, మునిపల్లి గ్రామాల మధ్య బైక్‌పై వెళుతున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో తీవ్రగా యాలపాలయ్యాడు. దీంతో అతన్ని రోడ్డు పక్కనే పడుకోబెట్టి స్థానికులు 108కు ఫోన్ చేస్తున్నారు. అటుగా వెళుతున్న మంత్రి దుర్గేష్ అది గమనించి కాన్వాయ్‌ను ఆపారు.. గాయాలతో ఇబ్బందిపడుతున్నన క్షతగాత్రుడి వివరాలు సేకరించారు. కంగారుపడవద్దు.. నేనున్నానంటూ ధైర్యం చెప్పా రు. మరో పక్క తన సిబ్బందితో అంబులెన్స్‌కు ఫోన్ చేయించి త్వరితగతిన వైద్య సేవలందేలా చర్యలు చేపట్టారు. మరో పక్క మహిళ, చిన్నారులకు తన ఎస్కార్ట్ వాహనంలోనే నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవలకు రాజమహేంద్రవరం తరలించాలని ఆదేశించారు.



చివరికి అష్టకష్టాలే!

గోపాలపురం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : అన్నదాతకు అష్టకష్టాలు తప్పడం లేదు..పంట పండినా అమ్ముకునేందుకు ఆపసోపాలు పడక తప్పడంలేదు. గత రెండు రోజులుగా వాతావరణంలో మార్పులు రైతులకు గుబులు పుట్టిస్తున్నాయి. కారుమబ్బులు కమ్మడంతో రైతు దిగాలుపడుతున్నాడు. కోతలు పూర్తయినా ధాన్యం కేంద్రాలకు తరలించేందుకు రైతులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు.ధాన్యం ఆరబెట్టిన తరువాత ఆకాశంలో వస్తున్న మార్పులతో అల్లాడిపోతున్నారు.కుటుంబం అంతా కలిసి వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు. మరో వైపు పొగాకు నాట్లు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్న తరుణంలో ఆకాశంలో మబ్బులు రైతును కలవరపె డుతున్నాయి.గోపాలపురం మండంలోని పలు గ్రామాల్లో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి.మరో వైపు వేలాది ఎకరాల్లో వర్జీనియా పొగాకు నాట్లు మొదలయ్యాయి. వాతావరణ మార్పులు అటు వరి.. ఇటు పొగాకు రైతులకు చుక్కలు చూపిస్తున్నాయి.

కాటవరం కొండ తవ్వేస్తున్నారు

- యథేచ్ఛగా రవాణా
- పట్టించుకోని అధికారులు

సీతానగరం,నవంబర్ 17 (ఆంధ్రజ్యోతి) :రాత్రి పగలూ తేడా లేదు.. కొండను కొల్లగొట్టేస్తున్నారు. అక్రమంగా గ్రావెల్ తరలించేస్తున్నారు. అయినా అధికారులు కళ్లు మూసుకుని కూర్చున్నారు. సీతానగరం మండలం కాటవరం గ్రామం వద్ద ఉన్న కొండను ఇష్టానుసారం తవ్వి కోరుకొండ మండలం, వైపుకు తరలిస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా విచ్చలవిడిగా గ్రావెల్ అక్రమ రవాణా సాగుతోంది. కాటవరం గ్రామానికి చెందిన చిట్టూరి వీర్రాజు మాట్లాడుతూ కాటవరం కొండపై గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తోందని.. కొండ తవ్వకాలకు ఏ విధంగా అనుమతిచ్చారని ప్రశ్నించారు. ఈ విషయమై సీతానగరం తహశీల్దార్‌ను వివరణ కోరగా బొబ్బిల్లంక ములకల్లంక గోదావరి పాయపై రోడ్డు వేయడానికి గ్రావెల్ కావాలని పంచయతీ రాజ్ డీఈ లేఖ పెట్టారని,అయితే అనుమతి కోసం మైన్స్ డిపార్ట్‌మెంట్‌కు పంపాలని చెప్పడం జరిగిందన్నారు. కొండను తవ్వుతున్న సమాచారం లేదని తక్షణమే వీఆర్‌వోను పంపి చర్యలు తీసుకుంటామని తెలిపారు

సివిల్స్ పరీక్షకు ఉచిత శిక్షణ

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : యూపీఎస్సీ నిర్వహించే ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు విజయవాడలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని బీసీ స్టడీ సర్కిల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కల్గిన అభ్యర్థులు ఈనెల 24వ తేదీలోగా రాజమహేంద్రవరంలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. 27న స్క్రీనింగ్ పరీక్ష ఉంటుందని, అందులో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ ఆధారంగా విజయవాడలో శిక్షణ ఇస్తారని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ బయోడేటాతోపాటు ఇతర అన్ని విద్యార్హతల జిరాక్సు కాపీలతో సంప్రదించాలని కోరారు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్ష లోపు మాత్రమే ఉండాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు తమను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సందడే.. సందడి



పెరవలిలో చిన్నారుల ఆటాపాట

జిల్లాలో వనసమారాధనల జోరు

- ఉత్సాహంగా పాల్గొన్న జనం
- కిటకిటలాడిన పిక్నిక్ స్పాట్లు
- నిండిన గోదావరి పుష్కరవనం
- తరలివచ్చిన నాయకగణం
- విందు భోజనాలు ఆరగింపు
- బహుమతులతో హుషారు
- ఎక్కడికక్కడ సేదదీరిన జనం

రాజమహేంద్రవరంసిటీ/దివాన్‌చెరువు/రాజానగరం/ పెరవలి/, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) :సండే సంతోషంగా గడిపారు..ఆడారు.. పాడారు.. డ్యాన్స్‌లతో అలరించారు.. ఎటు చూసినా కార్తీక వనసమారాధనలు హోరెత్తాయి. కార్తీక మాసం రెండో ఆదివారం కావడంతో పెద్ద ఎత్తున కార్తీక వన సమారాధనలు నిర్వహించారు. దీంతో పిక్నిక్ స్పాట్‌లు సందర్శకులతో కిటకిటలాడాయి. జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ పిక్నిక్‌ల సందడి నెలకొంది. జనం గార్డెన్ పార్టీలతో పండుగ చేసుకున్నారు. కుటుంబాలతో కలిసి వచ్చారు 10 మందీ సాయంత్రం వరకూ సరదాసరదాగా గడిపారు. మహిళలు రోజంతా సేదతీరారు.. గార్డెన్ పార్టీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్కూళ్ల ,కాలేజీలు, వివిధ సామాజిక వర్గాలు, కార్మిక సంఘాలు, ఉద్యోగ యూనియన్లు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు ఎవరికి వారే పిక్నిక్‌ల బాట పట్టారు. జిల్లాలో మామిడి, కొబ్బరితోటలు, గోదావరి గట్లు, పార్కులు పిక్నిక్‌లతో సందడిగా మారాయి. రాజమహేంద్రవరానికి కూతవేటు దూరంలో 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పుష్కరవనంలో అయితే ఎటు చూసినా జనమే. పచ్చని వనంలో ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆస్వాదించారు. ఆనందంగా గడిపారు. భారీ వృక్షాలు.. పెద్ద పెద్ద చెట్ల మధ్య చల్లని వాతావరణంలో సందడి చేశారు. కడియం పూలతోటలు సందర్శకులతో కిటకిటలాడాయి. తోటల్లో పెద్ద ఎత్తున కార్తీక వనస మారాధనలు జరిగాయి. రాజానగరంలోని పలు గెస్ట్‌హౌస్‌లు, టీవీ రాజు లేఅవుట్, కోరుకొండ పాండవుల కొండ,గోకవరం సూదికొండ, పెరవలి మండలం తీపర్రు తది తర ప్రాంతాలకు సందర్శకులు భారీగా తరలివచ్చారు. గోదావరి పరీవాహక ప్రాంతాల్లోనూ సందర్శకులు భారీగా కనిపించారు. తోటలు,నర్సరీలు గోదావరి ఇసుకతిన్నెలు జనంతో నిండిపోయాయి. సామాజిక వర్గాల వారీగా నిర్వహించే పిక్నిక్‌లు హోరెత్తాయి.ఉద్యోగ సంఘాలు కార్తీక వనసమా రాధనల బాటపట్టాయి. డీజేలు, సినిమా నటు లతో డ్యాన్సులు,కళాకారులతో స్టెప్పులు, ఆట పాటలతో సందడి చేశారు. చిన్నారులైతే ఆట పాటలతో ఉత్సాహంగా గడిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఆరు వరకు జనం పిక్నిక్ స్పాట్లలో పెద్ద ఎత్తున సందడి చేశారు. ఆటపాటలు, వినోదాలతో పాటు విందు అదర గొట్టారు. వెజ్, నాన్‌వెజ్ భోజనాలతో అలరించా రు. పలు చోట్ల లక్కీడిప్‌లు నిర్వహించారు. ఆయా వనసమారాధనల్లో శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరురఘురామకృష్ణరాజు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ తదితరులు హాజరై విందు స్వీకరించారు. కాసేపు తమ అనుకునేవారితో ఆనందంగా గడిపారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



పుష్కరవనంలో చిన్నారుల ఆటాపాటా



కమ్మ సంఘ కార్తీక వనసమారాధనలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

జిల్లా వాసుల ఆదరాభిమానాలు మరువలేను : రఘురామ

దివాన్‌చెరువు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వాసుల ఆదరాభిమానాలు మరువలేనని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. రాజమహేంద్రవరం క్షత్రియ సేవాసమితి ఆధ్వర్యంలో దివాన్‌చెరువులోని డీబీవీ రాజు లేఅవుట్‌లో ఆదివారం నిర్వహించిన కార్తీక వనసమారాధనకు హాజరై మాట్లాడారు. క్షత్రియుల మనోసంకల్ప బలం గొప్పదని అన్నారు. గత పాలకులు తనను అన్ని విధాలుగా హింసకు గురి చేసిన సందర్భంలో జిల్లా క్షత్రియులు తనకు అండగా నిలిచి తన పోరాటానికి మద్దతుగా నిలబడ్డారన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో బాటు ఇతర రాష్ట్రాల నుంచి కుడా తరలివచ్చిన క్షత్రియులు కుటుంబాలతో రోజంతా ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం, ఉంగుటూరు ఎమ్మెల్యేలు దాట్ల సుబ్బరాజు, పచ్చమట్ల ధర్మరాజు, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతలపాటి వెంకటపతి రాజు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మంతెన సత్యనారాయణ రాజు, అల్లూరు మాధవవర్మ, నాయకులు మంతెన కేశవరాజు, బైర్రాజు ప్రసాదరాజు, ఎస్‌వీఎస్ అప్పలరాజు, కనుమూరి కిరణ్ కుమార్ రాజు, సినీదర్శకులు దండు కార్తీక్‌వర్మ, ఎం.కుమార్‌రాజు, జంపన సుబ్బరాజు, నటుడు సూర్యతేజ పాల్గొన్నారు.

ఆలస్యంగా వస్తే ఫైన్..

పెరవలి మండలం తీపర్రు గోదావరి తీరంలో తణుకు రూరల్ మెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వన సమారాధన వినూత్నంగా సాగింది.కమిటీ ఆధ్వర్యంలో వన సమారాధనకు ఆలస్యంగా వస్తే ఫైన్ వేశారు.ఉదయం 8 గంటలకు వస్తే ఉచితంగా రావొచ్చు. 9 గంటలకు వస్తే రూ.50.. 10 గంటలు దాటితే రూ.75.. మరొక గంట ఆలస్యంగా అంటే 11 గంటలకు వస్తే రూ.100..అంటే గంటకూ రూ.25లు చొప్పున పెంచి జరి మా నా వసూలు చేశారు.12 గంటలు దాటిన తరువాత భోజనానికి వస్తే రూ.200 చొప్పున వసూలు చేశారు.సభ్యులు త్వరగా రావాలనే గత పదేళ్లగా ఇలా చేస్తున్నట్టు సంఘ అధ్య క్షుడు సింహాద్రి సూర్య భగవాన్ తెలిపారు. ఆదివారం ఒక్క రోజే సుమారు రూ.12 వేలు వసూళ్లయ్యిందన్నారు.ఈ మొత్తం పేద విద్యార్థుల సేవలకు వినియోగిస్తామన్నారు.

మహిళలకు బంగారం.. పురుషులకు వెండి..

రాజానగరంమండలం చక్రద్వారబంధంలో శ్రీ కాకతీయ అసోసియేషన్ ఫర్ మ్యాన్ కైండ్ మోరల్స్ అండ్ ఎచీవ్‌మెంట్ ఆధ్వ ర్యంలో నిర్వ హించిన కమ్మ వర్గీయులు కార్తీక వనసమారాధనలో లక్కీడిప్ నిర్వ హించారు. విజేతలకు బంగారు, వెండి కాను కలు అందజేశారు.ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన మహిళలకు వరు సగా రూ.లక్ష, రూ.50 వేలు, రూ.25 వేలు విలువ చేసే బంగారు ఆభరణా లను అంద జేశారు. పురుషుల విభాగంలో ప్రథ మ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.లక్ష, రూ.50 వేలు,రూ.25 వేలు విలువ చేసే వెండి వస్తువులు బహుమతులుగా ఇచ్చారు.



చక్రద్వారబంధంలో జరిగిన వనసమారాధనలో ఎంపీ పురందేశ్వరికి సన్మానం



పెరవలి మండలం తీపర్రులో వనసమారాధనకు హాజరైన మంత్రి దుర్గేష్

నిడదవోలులో కుర్చీలాట

- చైర్మన్ కుర్చీకోసం పట్టు
- జనసేనలో చేరిన వైసీపీ కౌన్సిలర్లు
- మంత్రి దుర్గేష్ సమక్షంలో తీర్థం
- చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల చేరిక
- ఖాళీ అవుతున్న నిడదవోలు కౌన్సిల్
- తగ్గుతున్న వైసీపీ బలం
- రసవత్తరంగా రాజకీయం

నిడదవోలు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నిడదవోలులో రాజకీయం మారిపోయింది.. రాజకీయం రసవత్తరంగా మారింది. చైర్మన్ కుర్చీలాటలో వ్యూహప్రతివ్యూహాలతో రాజకీయ పార్టీలు అడుగులు వేస్తున్నాయి. వైసీపీ రెండు ముక్కలైంది.. ఈ నేపథ్యంలో కొత్త రంగు పులుముకుంది. నేడో రేపో ముని సిపల్ కౌన్సిల్ చేజారిపోయే పరిస్థితి వచ్చింది. నిడదవోలు మునిసిపాలిటీలో మొత్తం 27 మంది సభ్యులతో నిన్నటి వరకూ వైసీపీ బలంగా ఉంది.అయితే గత శుక్రవారం మునిసిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ సమక్షంలో ఆయనతో పాటు మరో పది మంది కౌన్సిలర్లు పార్టీకి రాజీనామా చేశారు. మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడిపై అసంతృప్తితోనే తామంతా రాజీనామా చేస్తున్నామని బహి రంగంగానే కొందరు వ్యాఖ్యానించారు. 48 గంటలు గడిచిందో లేదో పార్టీకి రాజీనామా చేసిన కౌన్సిలర్లలో ఆరుగొల్లు వెంకటేశ్వర్లు, ఆకుల ముకుందరావు ఆదివారం మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు సమక్షంలో తిరిగి వైసీపీ కండువా కప్పుకున్నారు. దీంతో రాజీనామా చేసిన కౌన్సిలర్ల సంఖ్య 9కి చేరిం ది. ఇది జరిగిన కొన్ని గంటల్లోనే రాజకీయం మళ్లీ మారింది. ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన 9 మంది కౌన్సిలర్లు మంత్రి దుర్గేష్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. చైర్మన్ భూపతి ఆదినారాయణ,వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, ఎం.డి.షాజీరాబేగం, ముంగంటి మాణిక్యమాల, ఉసురుమర్తి జాన్ బాబు,చిలకల శారదా దేవి,సైదు చంద్ర శేఖర్, మద్దిపాటి నాగశ్రీ,మానుపాటి లక్ష్మి జనసేనలో చేరారు.మిగిలిన కౌన్సిలర్లు వైసీపీ చేజారిపోయే పరిస్థితి ఉంది.అదే జరిగితే నిడదవోలు ముని సిపాలిటీ జనసేన వశమవుతుంది.

ఎందుకిలా..

నిడదవోలు మునిసిపాలిటీ చైర్మన్ కుర్చీపై ఆదినారాయణ..కామిశెట్టి సత్తిబాబు మధ్య అప్పటి ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు సూచన మేరకు రెండున్నరేళ్ల ఒప్పందం ఉంది.ఆ లెక్కన ఇప్పటికే ఆదినారాయణ పదవీకాలం ముగిసినట్టే.. అయితే ఒప్పందం కాదని ఇంకా అదే పదవిలో కొనసాగుతున్నారు. ఇదిలా ఉండగా కామిశెట్టి సత్యనారాయణ కుర్చీ వదలాలని పట్టుబడుతున్నారు. అది తప్పించుకునేందుకే పార్టీ మారినట్టు విమర్శలు వినిపిస్తున్నాయి.దీనిపై వైసీపి నేత కామిశెట్టి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ తమ ఒప్పందం ప్రకారం రాజీనామా చేస్తానని బహిరంగంగా ప్రకటించిన భూపతి ఆదినారాయణ పదవీ వ్యామోహంతోనే తెరచాటు వ్యవహారాలకు తెరలేపారని ఆరోపించారు. ప్రస్తుతం నిడదవోలు చైర్మన్ కుర్చీపై రాజకీయంగా వాడివేడిగా కొనసాగుతుంది.



మంత్రి దుర్గేష్ సమక్షంలో జనసేనలో చేరిన చైర్మన్,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు



రాజీనామా చేసిన కౌన్సిలర్‌కు మళ్లీ వైసీపీ కండువా

కోరుపల్లిలో డెంగీ

- పడిపోతున్న ప్లేట్‌లెట్స్
- ప్రైవేటు ఆసుపత్రులకు పరుగు
- ఇద్దరు విద్యార్థులకు చికిత్స
- ఆసుపత్రిలో మరో ఇద్దరు
- భయం..భయంగా జనం
- పట్టించుకోని అధికారులు

నిడదవోలు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాను జ్వరాలు పట్టిపీడిస్తున్నాయి. ఎవరి నోట విన్నా ఒకటే మాట..టైఫాయిడ్.. వైరల్ జ్వరాలే. ప్రతి ఇంట్లో ఎవరో ఒకరు జ్వరంతో ఇబ్బంది పడుతూనే ఉంటున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో సతమతమవుతున్నారు. చిన్నారులైతే దగ్గు, జ్వరం తదితర సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. ఇదిలా ఉండగా డెంగీ జ్వరాలతో జనం అల్లాడిపోతున్నారు. గ్రామాల్లో అపరిశుభ్రత కారణంగా జ్వరాలు విజృంభిస్తున్నాయి. గ్రామస్థాయి అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా గ్రామాలు అపరిశుభ్రతకు నిల యాలుగా మారిపోతున్నాయి. డెంగీ వంటి ప్రమాదకరమైన జ్వరాల బారిన పడినా అధికారుల్లో చలనం లేకపోవడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిడదవోలు మండలం కోరుపల్లి గ్రామ జనాభా సుమారు మూడు వేలు.. ఈ గ్రామంలో నివశించే వారిలో ఎక్కువ శాతం ప్రజలు పేదవర్గాలకు చెందిన వారే. గ్రామంలో అపారిశుధ్యం తాండవిస్తోంది.ఈ నేపథ్యంలో గత కొద్ది వారాలుగా పదుల సంఖ్యలో ప్రజలు డెంగీ లక్షణాలతో బాధపడుతున్నారని సమాచారం. ఇటీవల గ్రామంలో 8వ తరగతి చదువుతున్న బాలిక డెంగీ బారిన పడిన తణుకు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందింది. ఇది జరిగి వారం గడవక ముందే 35 ఏళ్ల వయసు కలిగిన మరొక వ్యక్తి డెంగీ బారిన పడి అదే ఆసుపత్రిలో చికిత్స పొందాడు. 7వ తరగతి చదువుతున్న విద్యార్థి డెంగీ జ్వరం కారణంగా ప్లేట్‌లెట్స్ పడిపోయి నిడదవోలు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు. గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో ప్రజలు ఎక్కువగా డెంగీ జ్వరాల బారిన పడుతున్నారు. ప్రస్తుతం ఇదే గ్రామానికి చెందిన ఒకరు నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రిలో, మరొకరు తణుకు ప్రైవేటు ఆసుపత్రిలో డెంగీ లక్షణాలతో చికిత్స పొందుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా మారిపోయినా పంచాయితీ కార్యదర్శి దృష్టి సారించడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. దీనిపై కోరుపల్లి పంచాయతీ కార్యదర్శి మెరిపో వెంకటేష్‌ను ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించలేదు.జిల్లా ఉన్నతాధికా రులు కోరుపల్లిలో పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని బీసీ, ఎస్సీ కాలనీల్లో ప్రజలు కోరుతున్నారు.





ఇలాగుంటే రావా రోగాలు : కోరుపల్లిలో అధ్వానంగా డ్రెయినేజీలు



కోటసత్తెమ్మకు పూజలు

నిడదవోలు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ దేవస్థానంలో ఆదివారం అమ్మవారికి విశేష పూజలు చేశారు.అమ్మవారికి ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ధూపహారతి, నిత్యార్చన, లలితా పారాయణం, సహస్రనామ కుంకుమ పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి క్షీర నివేదన మహానివేదన చేశారు. అనంతరం ప్రత్యేక పూల అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ఆదివారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

అన్నవరప్పాడులో అఘోరి పూజలు
దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి
8

ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

దేవరపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ దుర్గారావు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దుర్గారావు

దేవరపల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎంపీపీ కేవీకే దుర్గారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. మండలంలో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, పనులు నాణ్యంగా చేసేటట్టు అధికారులు చూడాలన్నారు. పీఆర్ఏఈ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఎన్ఆర్‌జీఎస్ పథకం ద్వారా మండలంలో రూ.2 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కుమారి మాట్లాడుతూ మండలంలో 13 అంగన్వాడీ కేంద్రాలకు మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. పశుసంవర్థక శాఖ పి.నేత్రాలమ్మ మాట్లాడుతూ పశుగణనకు రైతుల సహకరించాలన్నారు. విద్యుత్‌శాఖ ఏఈ వెంకట్రావు మాట్లాడుతూ దేవరపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో దేవరపల్లి టౌన్ ఫీడర్‌ను రెండుగా విభజిస్తున్నామని, దాని కోసం ప్రత్యేకంగా కొత్తలైన్లు, స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దీని వల్ల లోఓల్టేజీ సమస్య తీరుతుందన్నారు. ఎలక్షన్‌కోడ్ అమలులో ఉన్నందున ఏవిధమైన హామీలు ఇవ్వకుండా సభను ముగించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ కోర్లపాటి అరుణ, సాదే సుబ్బారావు, ఎంఈవో తిరుమలదాసు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ


క్రీడాకారిణులతో పీఈటీ గంగాధరరావు

చాగల్లు, నవంబరు 17(ఆం ధ్రజ్యోతి): మండలంలోని కలవలపల్లి హైస్కూల్ విద్యార్థినులు అండర్-14 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో సత్తాచాటారు. 12 మంది సభ్యులున్న జట్టులో ముగ్గురు విద్యార్థినిలు పాల్గొని జట్టుకు తృతీయ స్థానం దక్కడంలో కీలక పాత్ర పోషించారు. విజయనగరం జిల్లా భోగాపురంలో జరిగిన పోటీల్లో పంతకాని లాస్య(8వ తరగతి), కానుబోయిన తేజ, తాడేపల్లి వెన్నెల (9వ తరగతి) ప్రతిభను చూపారు. ఈ సందర్భంగా విజేతలను వ్యాయామ ఉపాధ్యాయుడు కొయ్య గంగాధరరావు, హెచ్‌ఎం జె.శ్రీనివాసరావు అభినందించారు. చాగల్లు హైస్కూల్ విద్యార్థిని రేజా ప్రవల్లిక(10వ తరగతి) అండర్-19 వాలీబాల్ పోటీల్లో పాల్గొని రజతం సాధించింది. విజేతను వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రేమ్‌చంద్‌లను, హెచ్‌ఎం పి.వీర్రాజు, పీడీ జె.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

రాజకీయ రిజర్వేషన్లు 5 శాతం కల్పించాలి


దేవరపల్లిలో మండల దివ్యాంగుల కమిటీ

దేవరపల్లి, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు 5శాతం కల్పించాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భీమడోలు కిరణ్‌కుమార్ అన్నారు. దేవరపల్లిలో రైతు కేంద్రం వద్ద మండల దివ్యాంగుల కమిటీ సభ్యుల సమావేశం ఆదివారం జరిగింది. మండల అధ్యక్షుల ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడిగా గడ్డం కిషోర్, అధ్యక్షురాలిగా కత్తుల సత్యవతిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దివ్యాంగులకు 3సెంట్ల స్థలాన్ని గృహనిర్మాణానికి కేటాయించాలని, 35 కిలోల రేషన్ బియ్యం అందించాలన్నారు. వివాహ ప్రోత్సాహకాలు, విద్యార్థులకు రూ.10లక్షల వరకు రుణాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కె.పోసిబాబు, భాస్కర్, కంకిపాటి ఏసురత్నం, మానుకొండ శ్రీను, స్వామి, దుర్గారావు, బేబి, పాపమ్మ పాల్గొన్నారు.

భక్తులతో పోటెత్తిన ప్రాచీన ఆలయాలు


లక్ష్మీగణపతిని దర్శించుకున్న కాకినాడ జిల్లా బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు జగన్నాథరావు దంపతులు

బిక్కవోలు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం మూడో ఆదివారం సందర్భంగా బిక్కవోలులోని ప్రాచీన ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. లక్ష్మీగణపతి ఆలయంలో కాకినాడ జిల్లా బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు, విశ్రాంత డీఎల్‌పీవో ఎర్నగుంట్ల విజయజగన్నాథరావు, గిరిజా దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. నిత్యాన్నదాన పథకానికి రూ.20 వేలు విరాళంగా అందించారు. వారికి ఆలయ ఈవో ఆకెళ్ల భాస్కర్ స్వామివారి చిత్రపటాన్ని అందించి వేద ఆశీర్వచనాలు అందజేశారు.

జానారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నల్లమిల్లి


హైదరాబాద్‌లో జానారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అనపర్తి, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు కుందూరు జానారెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కలుసుకుని ఆయన యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ తమ కుటుంబానికి జానారెడ్డి ఆత్మీయు లని తన తండ్రి మూలారెడ్డితో కలిసి ఆయన అనేక పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేశారని అన్నారు. హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఆయన్ను మర్యాద పూర్వకంగా కలవడం ఆనందంగా ఉందన్నారు.

ఇల్లు ఉన్నా నిషేధిత జాబితాలో పెట్టారని

బలభద్రపురం గ్రామస్థుల ఆందోళన


బలభద్రపురంలో ఆందోళన చేస్తున్న బాధితులు

బిక్కవోలు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): తమకు సొంత ఇళ్లు వున్నా గత ప్రభుత్వం జరిపిన సర్వేలో ఇళ్ల సర్వే నెంబర్లను నిషేధిత జాబితాలో వుంచారంటూ బలభద్రపురంలోని పలువురు గ్రామస్తులు ఆదివారం విలేకర్ల వద్ద వాపోయారు. దీంతో తమ ఇళ్లపై బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదని, అందువల్ల తమ పిల్లల పెళ్లిళ్లు చేయలేకపోతున్నామన్నారు. దీనిపై పలుమార్లు బిక్కవోలు తహశీల్దార్ కార్యాలయం, రాజమహేంద్రవరం కలెక్టరేట్‌కు వెళ్లినా పట్టించుకోలేదన్నారు. ఈ విషయంలో కూటమి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. త్వరలో ఆయన్ను కలుస్తామని బాధితులు కొమరన గంగారావు, ప్రసాదుల నాగేశ్వరరావు, బాలకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు తెలిపారు.

మానవత సమావేశం

తాళ్లపూడి, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సర్వసభ్య సమావేశం ఆదివారం మండలాధ్యక్షుడు అంకెం సురేష్‌కుమార్ అధ్యక్షతన కరిబండి విద్యా సంస్థల ప్రాంగణంలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా సంస్థ గౌరవ చైర్మన్ సింహాద్రి జనార్దనరావు, డైరెక్టర్ గోకవరపు బాబు విచ్చేయగా జిల్లా కన్వీనర్ వాసిబోయిన చంద్రయ్య మాట్లాడారు. మానవత సంస్థలో మండలంలో 1200 మంది సభ్యుల ద్వారా చేసే కార్యక్రమాలను వివరించారు. అనంతరం పలువురిని సత్కరించారు. కార్యక్రమంలో సనపల రాజశేఖర్, అప్పన హనుమంతరావు, బి.శంకర్, సుబ్బారావు, అప్పన చంద్రధరగుప్త, కీర్తికుమార్ పాల్గొన్నారు.

పంట ధ్వంసం..బెదిరింపులు

పోలీసులకు బాధితుడి ఫిర్యాదు

కొవ్వూరు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): పంట ధ్వంసం చేసి బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు కొవ్వూరు రూరల్ ఎస్‌ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామానికి చెందిన బంగ్రెడ్డి రామచంద్ర మోహనరావు పదేళ్లుగా ధర్మవరం గ్రామంలో వ్యవసాయ భూమిని సాగు చేస్తున్నాడు. ఈ ఏడాది జూలై 18న పెనకనమెట్ట సావరం గ్రామానికి చెందిన పల్లా శ్రీనివాసరావు, పల్లా నర్శింహమూర్తి.. మోహనరావు పొలంలో అక్రమంగా ప్రవేశించి సుమారు రూ.45,000 విలువైన వరి పంటను నాశనం చేశారు. అనంతరం పొలాల్లోకి వెళ్లి నిందితుడిని ప్రశ్నించగా బెదిరించడంతో మోహనరావు పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు.


నిడదవోలులో బహుమతులు అందజేస్తున్న మంత్రి దుర్గేష్


కొవ్వూరులో మాట్లాడుతున్న మురళీకృష్ణ, పాల్గొన్న వక్తలు


ఉండ్రాజవరం: పాలంగిలో కార్తీక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వనసమారాధనలతో ఐక్యత

- మంత్రి కందుల దుర్గేష్
- పలుచోట్ల కార్తీక వన సమారాధనలు
- సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు
- విజేతలకు బహుమతుల ప్రదానం

నిడదవోలు/పెరవలి, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కార్తీక వన సమారాధనలు మనలోని ఐకత్యకు నిదర్శనమని రాష్ట్ర సాంస్కృతిక శాఖా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం నిడదవోలు పట్టణ, మండలంలో జరిగిన పలు వనసమారాధనలకు ఆయన విచ్చేసి మాట్లాడారు. కార్తీక వన సమారాధనతో ఆధ్యాత్మిక శోభ వెల్లువిరుస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, తెలుగుదేశం, జనసేన, బీజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పెరవలి మండలం కానూరు అగ్రహారంలో పిరమిడ్ కేంద్రం వద్ద నిర్వహించిన వన సమారాధనకు మంత్రి దుర్గేష్ విచ్చేశారు. సమీపంలోని శివాలయాన్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

వేద సంస్కృత కళాశాలలో..

కొవ్వూరు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరులోని ఆంధ్రా గీర్వాణ విద్యా పీఠంలోని వేద సంస్కృత కళాశాలలో ఆదివారం సహస్ర బ్రాహ్మణ కార్తీక వన సమారాధన నిర్వహించారు. బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి మురళీకృష్ణ అధ్యక్షతన, పండితుడు బొర్రా సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో తులసీధాత్రి పూజతో వన సమారాధన ప్రారంభించారు. వక్తల ప్రసంగాల అనంతరం నిర్వహించిన శనివారపు అంజనా సువర్ణల సంగీత విభావరి, వంశీక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మహిళలకు ఆటల పోటీలు, పిల్లలకు క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమంలో దోర్భల ప్రభాకరశర్మ, పులగుర్త శర్మ, బత్తేపూడి సుబ్బారావు, పిల్లలమర్రి సర్వేశ్వరరావు, డీఆర్ఎస్ఎన్ శాస్త్రి, పాలకోడేటి సత్యనారాయణమూర్తి, రంగావఝల నాగభూషణశర్మ పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: చివటం రైల్వే గేటు సమీపంలో చెట్లలో కార్తీక పూజలు జరిపి, పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు.పాలంగిలోని షిర్డీనగర్‌లో సాయిబాబా ఆలయం వద్ద స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక పూజలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అన్నసమారాధన నిర్వహించారు. పాలంగి శివాలయం వద్ద, ఉండ్రాజవరంలోని చివటం రోడ్డులో, సత్యవాడలో, దమ్మెన్నులో కార్తీక వనసమారాధనలు నిర్వహించారు.

బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం..

దివాన్‌చెరువు,నవంబరు17 (ఆంధ్రజ్యోతి) లాలాచెరువు సమీపంలోని పుష్కరవనంలోని హరితవనంలో జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వనసమారాధనకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. బీసీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. సంఘ అధ్యక్షుడు కొల్లు గోవిందు మాట్లాడుతూ జిల్లా సంఘం భవనానికి స్థలం కేటాయించి, నిర్మించాలని, బీసీ జనగణన జరిపి ఆ దామాషాలో బీసీలకు అన్నిరంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానాలు చేశామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపి మార్గాని భరత్‌రామ్, గుత్తుల వీరబ్రహ్మం, కంచెపు జయరాజు, నీల రాంబాబు పాల్గొన్నారు.

కడియంలో సాహితీ సమారాధన

కడియం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కడియం-వెంకయ్యపేట రోడ్డులో బోణం సత్యనారాయణ తన నర్సరీలో సాహితీ సమారాధన ఏర్పాటు చేశారు. దీనికి పలువురు కవులు, రచయితలు, పండితులను ఆహ్వానించి కవి సమ్మేళనం నిర్వహించారు. డి.నీలకంఠరావు పర్యవేక్షణలో బులుసు సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సాహితీసభలో కవులు తమ రచనలను వినిపించారు. మహిళలు గీతాలు ఆలపించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లాడుతూ కవిత్వానికి ఆదరణ తగ్గుతున్న ఈ కాలంలో ఇటువంటి కార్యక్రమాలు చాలా అవసరమన్నారు. అనంతరం సత్యనారాయణను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, చిలుకూరి శ్రీనివాసరావు, గిరజాల బాబు, వెలుగుబంటి రఘురామ్(నాని), అడపా సుబ్రహ్మణ్యం, ఆదిత్య కాలేజీ కరస్పాండెంట్ గంగిరెడ్డి, నాగిరెడ్డి, కొత్తూరి కృష్ణ, సుదర్శన్, ఖాదర్‌ఖాన్ పాల్గొన్నారు.

బూరుగుపూడి మామిడితోటలో..

కోరుకొండ, నవంబరు17(ఆంధ్రజ్యోతి): బూరుగుపూడి మామిడితోటలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి బ్రాహ్మణ వన సమారాధన జరిగింది. కోరుకొండ, గోకవరం, సీతానగరం మండలాల్లోని అనేక గ్రామాల నుంచి బ్రాహ్మణులు కుటుంబాలతో సహా వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఉసిరిక పూజ, వేంకటేశ్వరస్వామి శాంతి కల్యాణంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దం పతులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కూట మి ప్రముఖులు విచ్చేశారు. బ్రాహ్మణ సమాజానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. కా ర్యక్రమంలో లక్ష్మీనరసింహ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు కొత్తపల్లి భాస్కరరామ్, డాక్టర్ పెద్దిం టి అరుణ్‌ప్రసాద్, పెదపాటి గిరిధరాచార్యులు, పెందుర్తి అభిరాం, కాపవరం, కోరుకొండ సర్పంచ్ లు జాజుల రాము, కర్రి లక్ష్మి సరోజ, జడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు, మేడిశెట్టి శివరాంపాల్గొన్నారు.


ఎమ్మెల్యే బత్తుల దంపతులకు వేదాశీర్వచనం అందజేస్తున్న దృశ్యం

కమ్మ సామాజిక వర్గం ఆధ్వర్యంలో...

రాజానగరం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లా కాకతీయ అసోసియేషన్ ఫర్ మ్యాన్ కైండ్ మోరల్స్ అండ్ ఎచీవ్‌మెంట్స్ ఆధ్వర్యంలో చక్రద్వారబంధం-మేడపాడు రోడ్డులోని పండ్ల తోటలో కమ్మ మహాజనుల కార్తీక వనసమారాధన నిర్వహించారు. దీనికి రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కమ్మ సామాజిక వర్గీయులు తమ కులంతో పాటు ఇతర కులాల్లో వెనుకబడి ఉన్నవారికి చేయూతనందించే తత్వం కలవారని అన్నారు. గతంలో గ్రామస్థులంతా ఐకమత్యంతో వన సమారాధనలు జరిగేవని, ప్రస్తుత కాలంలో కులాల వారీగా జరుగుతున్నాయన్నారు. కమ్మ వర్గీయుల అవసరాలకు అనుగుణంగా మూడు ఎకరాలు భూమిని ఉచితంగా సమకూర్చిన జీఎస్ఎల్ వైద్యా విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కర రావును ఎంపీ కొనియాడారు. అనంతరం ఎంపీని ఘనంగా సత్కరించారు. రుడాచైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి మాట్లాడుతూ కమ్మ వారి ఆత్మగౌరవానికి చిహ్నమైనటువంటి ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుచుకుంటానన్నారు. తిరుమల విద్యాసంస్థల అధినేత నున్న తిరుమలరావు మాట్లాడుతూ కమ్మ సామాజిక వర్గంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లోని పిల్లల చదువుల ఫీజుల్లో రాయితీ కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో గన్ని కృష్ణ, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు గోలి రామారావు, చుండ్రు వరప్రకాశ్, కోనేరు మురళి, గారపాటి రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే రాజానగరంలో కాపు సామాజిక వర్గంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన సమారాధనలో పలువురు ప్రముఖులు అధిక సంఖ్యలో తరలివచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

నేడు కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్

రాజమహేంద్రవరం రూరల్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు డివిజన్, మండల స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరిస్తారన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం: ఎంపీ


ప్రెస్‌క్లబ్ వన సమారాధనలో మాట్లాడుతున్న ఎంపీ పురందేశ్వరి

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): సమాజ హితాన్ని కోరే జర్నలిస్టులు ప్రభుత్వాలకు ప్రజలకు అనుసంధాన కర్తలని రాజమహేంద్రవరం ఎంపీ దుగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రాజమహేంద్రవరం పుష్కరవనంలో ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పాత్రికేయుల కార్తీక వన సమారాధనకు హాజరై మాట్లాడారు. సమాజంలో ఎంతో కీలకమైన పాత్ర పాత్రికేయులు పోషిస్తున్నారన్నారు. జర్నలిస్టులకు రాజకీయ వ్యవస్థకు ఉన్న అనుబంధం మరింత పటిష్టం కావాలన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం వేదికపై చిన్నారుల ప్రదర్శనలు అలరించాయి. హౌసీ, లక్కీడిప్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్, గన్ని కృష్ణ, సీసీసీ ఎండీ పంతం కొండలరావు, హాస్యనటుడు భద్రం, ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ బుడ్డిగ రవి, బీజేపీ నాయకులు బొమ్ముల దత్తు, క్షత్రియ బాలసుబ్రహ్మణ్య సింగ్, అడబాల రామకృష్ణారావు, హారిక, రేలంగి శ్రీదేవి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కుడుపూడి పార్థసారథి, గౌరవాధ్యక్షుడు మండేల శ్రీరామ్మూర్తి, జర్నలిస్టులు అయ్యప్ప, ఎన్ఎస్ఎన్ సత్యనారాయణ, కె.రాజబాబు, ఎస్‌టీవీ శ్రీనివాస్, గోపి, ఎంబీవీ సారధి, కె.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వనసమారాధనలో ఎంపీ

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి):కార్తీక వనసమారాధనల్లో ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటోనగర్ పుష్కరవనంలో ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్, లక్ష్మీ నృసింహ గాయత్రి బ్రాహ్మణ సమాఖ్య, కాకతీయ అసోసియేషన్ ఫర్ మ్యాన్‌కైండ్ మోరల్స్ అండ్ అచీవ్‌మెంట్స్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా భట్రాజుల సంఘం, నగర పద్మశాలి సేవా సంఘం, సిటీ గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వనసమారాధనల్లో పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- కవి చెరుకూరి వెంకటకృష్ణప్రసాద్
- జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు
- విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చదరంగం పోటీలు

ఉండ్రాజవరం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని కవి చెరుకూరి వెంకటకృష్ణప్రసాద్ అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఉండ్రాజవరం శాఖా గ్రంథాలయంలో ఆదివారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదునిక సమాజంలో సెల్‌ఫోన్ కన్నా మంచి జ్ఞానాన్ని ఇచ్చేవి గ్రంథాలయాలేనని అన్నారు. మరో కవి ఎస్‌వీఎస్ ప్రసాద్ కవిత్వాలను ఆలపించి వాటిని వివరించారు. అనంతరం విద్యార్థులకు పి.రామదాసు ఆధ్వర్యంలో చదరంగం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో లైబ్రరీ కమిటీ సభ్యుడు ఆకెళ్ల శ్రీనివాస్, గ్రంథపాలకుడు జి.కృష్ణారావు, జి.స్రవంతి, ఐ.శ్రీనివాసు, వాణి పాల్గొన్నారు.

చాగల్లు: చాగల్లు శాఖా గ్రంథాలయంలో కవి కమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన యువకులు, విద్యార్థులకు ప్రముఖ కవులు వారి రచనలు ప్రాముఖ్యతను వివరించారు. సమాజాన్ని చైతన్యపరచడంలో కవులు, రచయితలు, వారి రచనలు చాలా ఉపయోగమైనవని కవి ఎస్.రత్నాజీ అన్నారు. అనంతరం విద్యార్థులకు చెస్ పోటీలు నిర్వహించారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెత్సా గంగాధరం, గ్రంథాలయాధికారి గద్దె శ్రీనివాసరావు పాల్గొన్నారు. చంద్రవరం గ్రంథాలయంలో నూతన సభ్యులను చేర్పించే కార్యక్రమం చేపట్టారు. వైద్య సిబ్బంది పాల్గొని విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, మెరుగైన ఆరోగ్యం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. గ్రంథాలయాధికారి కె.సుమన్‌కుమార్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.


కొవ్వూరులో మాట్లాడుతున్న విద్యార్థిని

దేవరపల్లి: దేవరపల్లి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి అనిత ఆధ్వర్యంలో భారత రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.


చాగల్లులో విద్యార్థులకు చదరంగం పోటీలు

పోటీల్లో చైతన్య స్కూల్, జడ్పీ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

కొవ్వూరు: కొవ్వూరు ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు జరిపారు. కార్యక్రమంలో పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన 40మంది విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయాధికారి జీవీవీఎస్ త్రినాథ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు వినియోగించుకుని తమ భవిష్యత్‌ను ఉన్నతంగా మలుచుకోవాలన్నారు.

నల్లజర్ల: నల్లజర్ల శాఖా గ్రంథాలయంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు చెస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఏపీ రమణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాల్య దశ నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి రోజూ న్యూస్ పేపర్ చదివితే సమాజం పట్ల అవగాహన ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఎల్‌డీసీ చైర్‌పర్సన్ గుదే సుశీలా, జి.శ్రీరామూర్తి తదితరులు పాల్గొన్నారు.


ఉండ్రాజవరంలో విద్యార్థులకు చదరంగం పోటీలు

గోపాలపురం: స్థానిక శాఖ గ్రంథాలయంలో జరిగిన వక్తృత్వం పోటీలో వరకట్నం నిషేధం అంశంపై 30మంది విద్యార్థులు మాట్లాడారు. అలాగే చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథపాలకుడు వెజ్జు సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.


నల్లజర్లలో విద్యార్థులకు చదరంగం పోటీ

గోష్పదేశ్వరస్వామికి

సహస్ర ఘటాభిషేకం



కొవ్వూరు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరులోని సంస్కృత పాఠశాల ఆవరణలోని గోష్పదేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం శివునికి సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. ఉదయం గోష్పాదక్షేత్రంలోని గోదావరి నది నుంచి మహిళలు రాగి బిందెలతో జలాలను తీసుకుని ఉత్సవమూర్తులతో పట్టణ పుర వీధుల్లో శోభాయాత్ర చేశారు. అపై శివున్ని అభిషేకించారు. ఆలయార్చకుడు మానేపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రి స్వామి వారికి ప్రత్యేక హారతులు అందించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వన సమారాధన నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

సాయిబాబా రథోత్సవం



దేవరపల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): దేవరపల్లిలో షిరిడి సాయిబాబా రథోత్సవం ఆదివారం నిర్వహించారు. బాబా మాలధారులు కోలాహలంగా డప్పువాయిద్యాలతో బాణసంచా కాల్పులతో ఊరేగింపు, రథోత్సవం జరిపారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్ఫటిక లింగాన్ని దర్శించుకున్న అఘోరి



పెరవలి, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): అన్నవరప్పాడు గ్రామంలో శివాలయం వద్ద స్ఫటిక లింగాన్ని ఆదివారం ఉదయం అఘోరి మాత దర్శించుకున్నారు. అలాగే వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ పూజారులు ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అత్యాచారం కేసులో

నిందితుడి అరెస్టు

చాగల్లు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బాలికపై అత్యాచారం కేసులో నిందితుడు సనమండ్ర కమల్‌ను అరెస్టు చేసినట్టు డీఎస్పీ దేవకుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సమిశ్రగూడెం ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్‌లో ఉంటూ 9వ తరగతి చదువుకుంటున్న బాలికను ఉద్దేశపూర్వకంగా అతడు దారవరం అమ్మమ్మ ఇంటికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. గతంలోనూ తాడేపల్లిగూడెం మండలం పట్టెంపాలెంలో బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు.నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించడంతో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించినట్టు డీఎస్పీ తెలిపారు.